మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 28 వెల - రూ 5:00

తెలంగాణ జాతీయ దినపత్రిక

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnaga
Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad

ఆదివారం 31 మార్చి 2024

## అట్టహాసంగా భారతరత్న పురస్కారాలు

పివికి భారతరత్నను అందుకున్న

కుమారుడు నేడు అద్వానీకి ఇంటికి వెళ్లి అందచేయనున్న రాష్ట్రపతి

3లో..



# తాగునీరు,కరెంటు కష్టాలు ఉండొద్దు

- వేసవికి ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకోవాలి

- నీటి ఎద్దడిని అధిగమించాలి - కరెంటు పోయిందనే ఫిర్యాదు రాకూడదు
- అధికారులకు ముఖ్యమంత్రి అత్యవసర ఆదేశాలు



**హైదరాబాద్, మార్చి 30 (ప్రజా మంటలు):** రాష్ట్రంలో అంతరాయం లేకుండా విద్యుత్తు సరఫరా చేయాలని తాగునీటికి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధికారులను అప్రమత్తం చేశారు. ఎండాకాలం కావటంతో రాష్ట్రంలో విద్యుత్తు డిమాండ్ పెరిగిందని, అందుకు సరిపడే విద్యుత్తును అందించేందుకు సన్నద్ధంగా ఉండాలని సూచించారు. డిమాండ్ కు సరిపడేంత విద్యుత్తు అందుబాటులో ఉందని, కరెంటు పోయిందనే ఫిర్యాదు రాకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎక్కడైనా సమస్య తలెత్తినా వెంటనే పరిష్కరించాలని సూచించారు. రోజురోజుకు ఎండలు మండుతుండటం విద్యుత్తు డిమాండ్ పెరుగుతుండటంతో రాష్ట్రంలో అందుబాటులో ఉన్న విద్యుత్తు లభ్యత, తక్షణ అవసరాలపై ముఖ్యమంత్రి ఆదేశాలిచ్చారు. గత ఏడాది కంటే రాష్ట్రంలో ఈ ఏడాది అత్యధికంగా విద్యుత్తును సరఫరా చేయటం కొత్త రికార్డును నమోదు చేసిందని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మార్చిలో డిమాండ్ గణనీయంగా పెరిగిందని, పీక్ డిమాండ్ ఉన్నప్పటికీ కోత లేకుండా విద్యుత్తును అందించటంలో డిస్కంలు సమర్థవంతమైన పాత్ర పోషించాయని ముఖ్యమంత్రి ప్రశంసించారు. ఉప ముఖ్యమంత్రి, విద్యుత్తు శాఖ మంత్రి భట్టి విక్రమార్కని అభినందించారు. గత ఏడాదితో పోలిస్తే డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్తు సరఫరా గణనీయంగా పెరిగింది. రాష్ట్రంలో సగటున 9712 మెగావాట్ల విద్యుత్తు లోడ్ ఉంటుంది. గత రెండు వారాలుగా



14000 మెగా వాట్ల నుంచి 15000 మెగావాట్ల పీక్ డిమాండ్ ఉంటోంది. ఏప్రిల్ నెల రెండో వారం వరకు ఇంచుమించుగా ఇదే స్థాయిలో డిమాండ్ ఉంటుందని విద్యుత్తు అధికారులు అంచనా వేశారు. వేసవి అవసరాలకు అనుగుణంగా విద్యుత్తు సరఫరా చేసే కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. తాగునీటికి ఇబ్బంది లేకుండా, పంటలు ఎండిపోకుండా, పరీక్షలకు ప్రిపేరయ్యే విద్యార్థులకు ఇబ్బంది తలెత్తకుండా చూడాలని చెప్పారు. గత ఏడాది (2023) జనవరి నుంచి మార్చి వరకు సగటున రోజుకు 239.19 మిలియన్ యూనిట్ల విద్యుత్తు సరఫరా అయింది. 2024 జనవరి నుంచి మార్చి వరకు మూడు నెలల్లో రోజుకు సగటున 251.59 మిలియన్ యూనిట్ల విద్యుత్తు సరఫరా జరిగింది. గత ఏడాది మార్చి 14న 297.89 మిలియన్ యూనిట్లు సరఫరా అత్యధిక రికార్డు కాగా.. ఈ ఏడాది 308.54 మిలియన్ యూనిట్లతో కొత్త రికార్డు నమోదైంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనూ గత ఏడాదితో పోలిస్తే విద్యుత్తు సరఫరా మెరుగుపడింది.రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ప్రజలకు తాగునీటి కొరత లేకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఏప్రిల్, మే, జూన్ వరకు స్థానికంగా ఉన్న నీటి వనరులను ఉపయోగించుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. బోర్ వెల్స్, బావులన్నింటినీ తాగునీటి మిగతా 2లో..

## కాంగ్రెస్‌లో చేరిన మేయర్ విజయలక్ష్మి

- మాజీ ఎమ్మెల్సీ పురణం సతీష్‌కూడా
- అదే బాటలో అంబర్‌పేట కాలేరు వెంకటేష్ ఎమ్మెల్యే?
- గులాబీ బాస్‌కు వరుస షాక్‌లు



**హైదరాబాద్, మార్చి 30 (ప్రజా మంటలు):** గులాబీ బాస్ కేసీఆర్‌కు కాంగ్రెస్ పార్టీ కంటిపై కునుకు లేకుండా చేస్తోంది. గేట్లు ఓపెన్ చేశామని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల తర్వాత.. బీఆర్ఎస్ నేతలు హస్తం పార్టీలోకి క్యూ కడుతున్నారు. గత పదేళ్లుగా కేసీఆర్ వెంట నడిచిన నాయకులు పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీల్లో చేరుతున్నారు. ఇప్పటికే కే కేశవరావు, కడియం శ్రీహరి వంటి వారు బీఆర్ఎస్‌కు గుడ్ బై చెప్పగా.. తాజాగా అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కారు పార్టీని వీడతారంటూ మిగతా 2లో..

## సీకెంట్ పైల్ పద్ధతికే మొగ్గు ఎందుకు?

- కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణంపై ఎన్‌డీఎస్‌ఏ కమిటీ లోతైన అధ్యయనం



**హైదరాబాద్, మార్చి 30 (ప్రజా మంటలు):** కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా గోదావరిపై నిర్మించిన ఆనకట్టల డిజైన్‌లో సీకెంట్ పైల్ కటాఫ్ వాల్ పద్ధతి ఎలా ముందుకు వచ్చింది? ప్రతిపాదన వచ్చిన వెంటనే వేగంగా ఎలా కార్యరూపం దాల్చింది సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ (సీడీఓ) సీకెంట్‌తో పాటు ఆర్‌సీసీ మిగతా 2లో..



## మా ఎమ్మెల్యేలను టచ్ చేస్తే అంతే సంగతులు

48 గంటల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుంది

మంత్రి కోమిరెడ్డి వ్యాఖ్యలపై బిజెపి పక్షనేత హెచ్చరిక

బీజేపీ పక్ష నేత ఏలేటి మహేశ్వర రెడ్డి గట్టి

**హైదరాబాద్,మార్చి30 (ప్రజామంటలు):** బిజెపి ఎమ్మెల్యేలను ముట్టుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్నే కూల్చేస్తామని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి బీజేపీ పక్ష నేత ఏలేటి మహేశ్వర రెడ్డి గట్టి కౌంటర్ ఇచ్చారు. బీజేపీ ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ పార్టీలో మిగతా 3లో..

## అదనపు ఎస్పీల పాత్రపై దర్యాప్తు ముమ్మరం

- ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలకంగా మారనున్న భుజంగరావు, తిరుపతన్నల స్టేట్‌మెంట్‌లు
- ఇద్దరినీ సస్పెండ్ చేసిన డీజీపీ



**హైదరాబాద్,మార్చి30 (ప్రజామంటలు):** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నను రెండో రోజు దర్యాప్తు బృందం కస్టడీలోకి తీసుకొని విచారిస్తోంది.వీరి స్టేట్‌మెంట్ కీలకంగా మారడంతో పాటు మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉందని సమాచారం. మరోవైపు శుక్రవారం అరెస్టు అయిన టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావును కస్టడీకి ఇవ్వాలని కోరుతూ పోలీసులు నాంపల్లి కోర్టులో పిటిషన్ వేయనున్నారు.ఆయన ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా అదనపు ఎస్పీల ప్రమేయంపై దర్యాప్తు కొనసాగుతోంది. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు, ప్రణీత్ రావుతో భుజంగరావు, తిరుపతన్న చేసిన వ్యవహారంపై ఆరా తీస్తున్నారు. వీరంతా పలువురు ప్రముఖుల ఫోన్లపై నిఘా పెట్టినట్లు పోలీసులు ఆరోపిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో టాస్క్‌ఫోర్స్‌ను తన గుప్పిట్లో ఉంచుకున్న రాధా కిషన్‌రావు.. సిబ్బందిని అనధికారిక కార్యకలాపాలకు వినియోగించుకున్నారని సమాచారం. దీంతో పాటు గత శాసనసభ ఎన్నికల్లో ఓ ప్రధాన పార్టీకి లబ్ధి చేకూర్చేలా వ్యవహరించారు. సదరు మిగతా 2లో..

## కేటీఆర్‌పై బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో క్రిమినల్ కేసు

**హైదరాబాద్, మార్చి 30 (ప్రజా మంటలు):** భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదైంది. ఢిల్లీకి సీఎం రేవంత్‌రెడ్డి డబ్బులు పంపారని ఇటీవల కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. రూ.2,500 కోట్లు వసూలుచేసి అధిష్ఠానానికి పంపారని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత బత్తిన శ్రీనివాసరావు పోలీసు లకు ఫిర్యాదు చేశారు. హనుమకొండ స్టేషన్‌లో పోలీసులు కేసు నమోదు చేసి బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌కు బదిలీ చేశారు.



## మరో ఆప్ మంత్రిని ప్రశ్నించిన ఈడీ

**న్యూఢిల్లీ, మార్చి 23 (ప్రజా మంటలు):** దేశ రాజధానిలో మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తును మరింత వేగవంతం చేసింది.ఈ వ్యవహారంలో ఇప్పటికే ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ కేజ్రీవాల్‌ను కస్టడీలోకి తీసుకోగా.. తాజాగా మరో మంత్రికి సమన్లు జారీ అయ్యాయి. ఢిల్లీ మంత్రి కైలాశ్ గహ్లోత్‌కు ఈడీ శనివారం నోటీసులిచ్చింది. మిగతా 2లో..




## నేడు కాంగ్రెస్‌కు.. రేపు ఇతర పార్టీలకు

- రాజకీయ పార్టీలకు చిదంబరం హెచ్చరిక



**న్యూఢిల్లీ, మార్చి 23 (ప్రజా మంటలు):** లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఆదాయపు పన్ను అంశంలో కాంగ్రెస్‌కు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. 2017-18, 2020-21 మదింపు సంవత్సరాలకు సంబంధించి పెనాల్టీ, వడ్డీ వసూలు పేరిట రూ.1,823 కోట్లు చెల్లించాలంటూ డిమాండ్ నోటీసులు వచ్చినట్లు తెలిసింది. దీనిపై కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరం రాజకీయ పార్టీలను హెచ్చరించారు."ఎన్నికల బాండ్ల ద్వారా భాజపా రూ.8,250 కోట్లు సంపాదించింది. మరోవైపు కాంగ్రెస్ పార్టీపై ఆ ప్రభుత్వం రూ.135 కోట్ల ఫైన్ వేసింది. మిగతా 2లో..

## ప్రజా నాడి




## మార్చి మాసాంతంలో సూరీడి ప్రతాపం

- దీనికి తోడు కానున్న వడగాలులు
- నానాటికీ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు
- భారీగా పెరిగిన విద్యుత్ వినియోగం
- తాగునీటికీ కటకటే..

**హైదరాబాద్, మార్చి 30 (ప్రజా మంటలు):** రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగిపోతోంది. ఒకవైపు వ్యవసాయం కోసం, మరోవైపు పరిశ్రమలు, గృహ అవసరాలకు విద్యుత్?ను భారీగా వినియోగిస్తున్నారు. దీంతో విద్యుత్ డిమాండ్ అనూహ్యంగా పెరిగిపోయిందని విద్యుత్ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. గత ఏడాది మే నెలలో 15,497 మెగా వాట్ల విద్యుత్ డిమాండ్ ఏర్పడింది. ఈసారి మార్చి నెలలోనే 15,623 మెగావాట్ల అత్యధిక డిమాండ్ ఏర్పడినట్లు చెబుతున్నారు.ఇది రాబోయే నెలలో 16,500ల మెగావాట్లకు చేరుకునే అవకాశం ఉంటుందని విద్యుత్ శాఖ అంచనా వేస్తోంది. గతేడాది మార్చి నెల సరాసరి విద్యుత్ వినియోగం 57.84 మిలియన్ యూనిట్లు ఉండగా, ఈ ఏడాది మిగతా 2లో..



## నేటి నుంచి కేసీఆర్ జిల్లా పర్యటన

- ఎండిన పంటల పరిశీలన
- నేడు జనగామ,భువనగిరి జిల్లాల్లో పర్యటన
- పంటలు పరిశీలించి రైతులతో ముఖాముఖి
- భారీగా ఏర్పాట్లు చేస్తున్న బిఆర్ఎస్ నేతలు



**హైదరాబాద్, మార్చి 30 (ప్రజా మంటలు):** రాష్ట్ర వ్యాప్తంగా భూగర్భ జలాలు అడుగంటిన వేళ.. చాలా చోట్ల పొట్ట దశకు వచ్చిన పొలాలు ఎండిపోతున్నాయి. దీంతో రైతన్నల దిగులును తగ్గించి వారిలో భరోసా నింపడానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రంగంలోకి దిగనున్నారు. ఆదివారం నుంచి ఆయన ఉమ్మడి నల్గొండ వ్యాప్తంగా పర్యటించనున్నారు. కెసిఆర్ పర్యటన నేపథ్యంలో బిఆర్ఎస్ శ్రేణులు ఏర్పాట్లు చేశారు. కెసిఆర్ వెంట భారీగా వచ్చేందుకు వీలుగా కార్యకర్తలను తరలించనున్నారు. ఎక్కడికక్కడే కార్యకర్తలను సమీకరించాలని నిర్ణయించారు. పర్యటలనో భాగంగా కెసిఆర్ నేరుగా రైతుల వద్దకు వెళ్లి, వారి బాధలు అడిగి తెలుసుకోనున్నారు. ఈ క్రమంలో ఆయన రైతులకు భరోసా, ధైర్యం కల్పించనున్నారు. రేపటి నుంచి ప్రారంభమయ్యే ఈ పర్యటనలో కేసీఆర్ సూర్యాపేట, నల్లగొండ, జనగామ జిల్లాలోని పలు మండలాల్లో పర్యటించి, పంట పొలాలను పరిశీలించనున్నారు. ఆదివారం ఉదయం 8:30 గంటలకు కేసీఆర్ ఎర్రవెల్లి నుంచి జిల్లాల పర్యటనకు రోడ్డు మార్గంలో బయల్దేరుతారు. జనగామ జిల్లాలోని ధరావత్ తండాకు ఉదయం 10:30 గంటలకు చేరుకుంటారు. అక్కడ ఎండిన పొలాలను పరిశీలించనున్నారు. 11:30కు మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి

# తాగునీరు,కరెంటు కష్టాలు ఉండొద్దు

అవసరాలకు వాడుకోవాలని, సమీపంలో ఉన్న నీటి వనరులన్నింటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తాగునీటికి ప్రజలు ఇబ్బంది పడకుండా జిల్లా కలెక్టర్లు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని చెప్పారు. సమస్య ఉన్న చోట తక్షణ పరిష్కారాలను పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయిలో ఒక సీనియర్ అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించాలని ఆదేశించారు. వేసవి కోసం ప్రత్యేకంగా గ్రామాల వారీగా డ్రింకింగ్ వాటర్ యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని చెప్పారు. అవసరాన్ని బట్టి రాష్ట్ర స్థాయి నుంచి సంబంధిత శాఖల ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలలో తాగునీటి కొరతను అధిగమించేందుకు వాటర్ ట్యాంకులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ట్యాంకర్లు బుక్ చేస్తే ఆలస్యం లేకుండా 12 గంటల్లోపు అవసరమైన చోటికి చేరేలా చూడాలని, అందుకు సరిపడేన్ని ట్యాంకర్లు సమకూర్చుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.



# మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలపై కోమటిరెడ్డి ఆగ్రహం

## కాంగ్రెస్‌లో మంత్రి పదవి ఇవ్వనందుకే అంటూ కామెంట్స్

హైదరాబాద్,మార్చి30 (ప్రజామంటలు): లోక్‌సభ ఎన్నికల వేళ తెలంగాణలో నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. 8 మంది భాజపా ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతున్నారని ఆ పార్టీ శాసనసభాపక్ష నేత మహేశ్వర్‌రెడ్డి ఆక్షేపించారు. అసలు మీ తమ్ముడు మీతో టచ్‌లో ఉన్నారో లేదో తెలుసుకోవాలని మంత్రిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. వెంకట్‌రెడ్డి తో పాటు ఐదుగురు మంత్రులు భాజపా అధిష్ఠానంతో టచ్‌లో ఉన్నారని చెప్పారు. తమ ఎమ్మెల్యేల్లో ఒక్కరిని ముట్టుకున్నా.. 48 గంటల్లో ప్రభుత్వం కూలిపోతుందని వ్యాఖ్యానించారు. మహేశ్వర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందించారు. 'మహేశ్వర్‌రెడ్డి నాపై చేసిన వ్యాఖ్యలు సత్యదూరం. తప్పుడు ఆరోపణలు చేయడం ఆయనకే చెల్లింది. మంత్రి పదవి ఇస్తే కాంగ్రెస్‌లో చేరుతానని అడిగారు. మాకే మెజార్టీ ఉంది.. అవసరం లేదని చెప్పా. పార్టీలో చేర్చుకోలేదని మనసులో పెట్టుకొని ఏదేదో మాట్లాడుతున్నారు. కేంద్ర మంత్రులు అమిత్‌షా, గడ్కరీ వద్దకు వెళ్లి ఏదో చెప్పానని అంటున్నారు. మహేశ్వర్‌రెడ్డికి నేను సవాల్ చేస్తున్నా. వారిద్దరిని తీసుకొనిరా.. భాగ్యలక్ష్మి ఆలయం వద్ద ప్రమాణం చేద్దాం' అని ఛాలెంజ్ చేశారు.

# సీకెంట్ పైల్ పద్ధతికే మొగ్గు ఎందుకు?

దయాఫ్రం ఇచ్చినా సీకెంట్ పైల్స్ కటాఫ్ వైపు ప్రాజెక్టు ఇంజినీర్లు మొగ్గు చూపడానికి కారణాలేమిటన్న అంశాలపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) నిపుణుల బృందం లోతుగా అధ్యయనం చేస్తున్నట్లు తెలిసింది. ఇందుకు సంబంధించి గుత్తేదారులు, ప్రాజెక్టు ఇంజినీర్లు, సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ (సీడీఓ) , ఇంజినీర్ ఇన్ చీఫ్ నేతృత్వంలోని హైపవర్ కమిటీ, ప్రభుత్వం ఇలా అందరి మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలు, సమావేశాల నిర్ణయాలకు సంబంధించిన మినిట్స్ కావాలని ఎన్‌డీఎస్‌ఏ నిపుణుల కమిటీ కోరింది. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం ఆనకట్టలకు సంబంధించిన సాంకేతిక అంశాలపై 2016 అక్టోబరు 22న జరిగిన సమావేశంలో మొదట చర్చించారు. తాము సీకెంట్ పైల్ పద్ధతిని మూడు బ్యారేజీల్లో అవలంబించాలని నిర్ణయించుకున్నట్లు 2017 ఏప్రిల్ 19న కాళేశ్వరం ప్రాజెక్టు చీఫ్ ఇంజినీర్, సీడీఓ చీఫ్ ఇంజినీర్‌కు రాసిన లేఖలో స్పష్టం చేశారు. అయితే అన్నారం ఆనకట్ట నిర్మాణ సంస్థ ఆప్కాన్స్ 2017 జనవరి 16న సంబంధిత ఇంజినీర్‌కు పంపిన లేఖలో, జనవరి 9న జరిగిన నీటిపారుదల శాఖ సమావేశంలో సీకెంట్ పైల్ కటాఫ్ వాల్ పద్ధతిని అనుసరించాలని నిర్ణయించినట్లు పేర్కొనడం చర్చనీయాంశంగా మారింది. ఈ విషయమై ఇటీవల పర్యటనలో లోతుగా చర్చించిన నిపుణుల కమిటీ, దీనిపై నిర్ణయం తీసుకోవడానికి దారితీసిన కారణాలపై వివరాలు సేకరిస్తుండటం ప్రాధాన్యం సంతరించుకొంది.

## అదనపు ఎస్పీల పాత్రపై దర్యాప్తు ముమ్మరం

పార్టీకి ఆర్థిక వనరులు సమకూర్చడం కోసం ఎస్ఐబీ బృందాన్ని రంగంలోకి దింపినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో ప్రభుత్వం మారాక ఇందుకు సంబంధించిన ఆధారాలను ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు ధ్వంసం చేయడంతో ఈ విషయాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. కాగా ట్యాపింగ్ కేసులో అధికారులపై చర్యలకు ఉన్నతాధికారులు ఉపక్రమించారు. ఈ కేసులో ఇప్పటికే అరెస్ట్ అయిన అడిషనల్ ఎస్పీలు తిరుపతన్న, భుజంగరావులపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు తెలంగాణ డీజీపీ రవి గుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ప్రసుత్తం ఈ అధికారులు కస్టడీ విచారణ ఎదుర్కొంటున్నారు. మరోవైపు బంజారా హిల్స్ పోలీస్ స్టేషన్‌లో విచారణ కొనసాగుతోంది. ఇప్పటికే ఫోన్ టాపింగ్‌కు సంబంధించి కీలకమైన ఆధారాలను దర్యాప్తు బృందం సేకరించింది. శనివారం ఉదయం 8 గంటల నుంచి అడిషనల్ ఎస్పీలు తిరుపతన్న, భుజంగారావులను న్యాయవాది సమక్షంలో పోలీసులు విచారిస్తున్నారు. ఇక ఫోన్ టాపింగ్ కేసులో వీరిద్దరు కీలకంగా వ్యవహరించినట్లు తెలుస్తోంది. అలాగే వీరిద్దరి ఫోన్‌లో వాట్సాప్ చాటింగ్‌ని సైతం ఉన్నతాధికారులు పరిశీలిస్తున్నారు. ఇక ఇదే కేసులో మరో ఇద్దరు సిఐలను సైతం పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. రాధా కిషన్ రావు ఇచ్చిన సమాచారం మేరకే ఈ ఇద్దరిని దర్యాప్తు బృందం ప్రశ్నిస్తోంది.
రాధాకిషన్‌రావును వారం రోజులపాటు కస్టడీ కోరుతూ నాంపల్లి కోర్టులో పోలీసులు సోమవారం పిటిషన్ వేయనున్నారు. అయితే ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంతో లింకులున్న రాజకీయ నాయకులను త్వరలో విచారణకు పిలిచేందుకు.. నోటీసులు రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది.

# మార్చిలోనే రికార్డులు బద్దలు

మార్చి నెలలో సరాసరి విద్యుత్ వినియోగం 70.96 మిలియన్ యూనిట్లకు చేరుకుంది. అంటే సుమారు 22.7 శాతం విద్యుత్ అత్యధికంగా పెరిగినట్లు అధికారులు పేర్కొంటున్నారు. సాధారణంగా ప్రతి ఏటా 8 నుంచి 10 శాతం మాత్రమే విద్యుత్ వినియోగం జరుగుతుంది. కానీ ఈసారి అంచనాలకు మించి విద్యుత్ వినియోగం పెరిగిందని అంచనా వేస్తున్నారు. ఖనీలివతీ అనీనిబబీఎజూబితీనీని తిని ఎవశ్రీజీనిణజీనిజీ : ఇప్పుడున్న డిమాండ్ ప్రకారం 100 మిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరం అవుతుంది. అందుకోసం ప్రతిరోజూ పవర్?ఎక్స్ఛేంజ్?లో సుమారు 60 మిలియన్ యూనిట్ల విద్యుత్ కొనుగోలు చేయాల్సిన అవసరం ఉంటుందని తెలుస్తోంది. మిగిలింది గతంలో మన దగ్గర విద్యుత్ ఉన్నప్పుడు, ఇతర రాష్ట్రాలకు అందజేసిన విద్యుత్?ను ఇప్పుడు మన రాష్ట్రానికి వినియోగించుకునే వెసులుబాటు ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు. ఈ సీజన్‌లో విద్యుత్ వినియోగం 90 మిలియన్ యూనిట్లకు చేరుకునే అవకాశం ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రతిరోజూ మూడంచెల సమీక్షలు నిర్వహిస్తున్నట్లు విద్యుత్? శాఖ అధికారులు పేర్కొంటున్నారు. మొదట సీఎండీలు, సీజీఎంలు, ఎస్?ఈలతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఆ తర్వాత సీజీఎంలు ఎస్ఈలు, ఈడీలు, ఏఈ స్థాయి అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. డీఈలు, ఏఈలు క్షేత్రస్థాయి సిబ్బందితో సమీక్షలు నిర్వహిస్తున్నారు. విద్యుత్ సరఫరా తీరుపై ప్రతి రోజూ ఉదయం 8:30 గంటలకు అన్ని జోన్ల సర్కిళ్ల సీజీఎం, ఎస్ఈలతో ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో గతేడాది మార్చిలో 15,497 మెగావాట్లుగా ఉన్న గరిష్ఠ విద్యుత్ డిమాండ్, ఈనెల 08వ తేదీన 15,623 మెగావాట్ల డిమాండ్ ఏర్పడింది. గతేడాది మార్చి 14న 297.89 మిలియన్ యూనిట్లు అత్యధిక విద్యుత్ వినియోగంగా నమోదవగా, ఈ ఏడాది మార్చి 14వ తేదీన 308.54 మిలియన్ యూనిట్ల అత్యధిక డిమాండ్ నమోదు అయ్యింది. రాబోయే రోజుల్లో మరింత డిమాండ్ పెరగనున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన మేయర్ విజయలక్ష్మి

ప్రచారం జరుగుతోంది. ఇలా లోక్ సభ ఎన్నికల వేళ బిఆర్ఎస్ గట్టి షాక్ తగిలింది. జీహెచ్ఎంసీ మేయర్ జి.విజయలక్ష్మి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి ఆమెను పార్టీలోకి ఆహ్వానించారు. దీపాదాస్ మున్షీ సమక్షంలో మాఎ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మరోవైపు రాజ్యసభ సభ్యుడు కె.కేశవరావు, భారాస స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఆయన కుమార్తె కావ్య కూడా హస్తం పార్టీలో చేరేందుకు రంగం సిద్ధమైంది. త్వరలోనే వీరు పార్టీలో చేరనున్నట్లు సమాచారం. అంతకుముందు మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. పార్లమెంట్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో చేరికలు జోరుగా కొనసాగుతున్నాయి. శనివారం ఉదయం హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి, ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హస్తం కండువా కప్పి ఆమె పార్టీలోకి ఆహ్వానించారు. అంతకుముందు, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్.. దీపాదాస్ మున్షి, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి సమక్షంలో కాంగ్రెస్ జాయిన్ అయ్యారు. బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ, రాజ్యసభ ఎంపీ కె కేశవరావు కూడా రోజు కాంగ్రెస్ లో చేరనున్నారు. ఇప్పటికే బీఆర్ఎస్ ను వీడుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఇక, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కూడా పార్టీకి గుడ్ బై చెప్పనున్నారు. కడియం కూతరు వరంగల్ బీఆర్ఎస్ ఎంపీగా పోటీ చేయలేనని తప్పుకున్న సంగతి తెలసిందే. ఇకపోతే అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కాంగ్రెస్ పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎక్కువమంది గెలిచారు. దీంతో గ్రేటర్ పరిధిలో ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లో చేర్చుకోవడం ద్వారా రానున్న లోక్‌సభతో పాటు.. కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపొందచ్చనే అంచనాలో హస్తం పార్టీ ఉన్నట్లు తెలుస్తోంది. కీసరలోని ఓ ఫామ్ హౌస్‌లో బీఆర్ఎస్ నియోజకవర్గం నేతలతో కాలేరు వెంకటేశ్ ఆదివారం సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. తన భవిష్యత్తు కార్యాచరణపై ఈ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ నేతలతో కాలేరు వెంకటేష్ టచ్‌లోకి వెళ్లినట్లు తెలుస్తోంది. గత నాలుగు రోజులుగా కాలేరు వెంకటేష్ పార్ట కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. మరోవైపు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అందుబాటులో లేకపోవడంతో ఇవాల్టి కేటీఆర్ అంబర్ పేట పర్యటన వాయిదా వేసుకున్నారు. రెండు, మూడు రోజుల్లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కారు దిగి కాంగ్రెస్‌లోకి వెళ్తారనే ప్రచారం జరుగుతోంది.

# నేటి నుంచి కేసీఆర్ జిల్లా పర్యటన

సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి, అర్వపల్లి, సూర్యాపేట రూరల్ మండలాల్లో పర్యటించి, ఎండిపోయిన పంట పొలాలను పరిశీలిస్తారు. మధ్యాహ్నం 1 గంటలకు సూర్యాపేట రూరల్ మండలం నుంచి బయల్దేరి.. 1:30 వరకు సూర్యాపేట ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసుకు చేరుకుంటారు. మధ్యాహ్నం 2 గంటలకు క్యాంపు ఆఫీసులోనే భోజనం చేస్తారు. 3 గంటలకు మీడియా సమావేశం నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 3:30కు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు నుంచి నల్లగొండ జిల్లాకు బయల్దేరుతారు. సాయంత్రం 4:30 గంటలకు నిడమనూరు మండలానికి చేరుకుని ఎండిపోయిన పంటలను పరిశీలించనున్నారు. సాయంత్రం 6 గంటలకు నిడమనూరు నుంచి తిరిగి ఎర్రవెల్లికి బయల్దేరతారు. రోడ్డు మార్గం ద్వారా ప్రయాణించి రాత్రి 9 గంటలకు ఫాంహౌజ్ చేరుకుంటారు. సాగునీరు అందక పంటలు ఎండిపోయి, అకాల వర్షాలతో దెబ్బతిని అల్లాడుతున్న రైతాంగానికి ధైర్యాన్ని నూరిపోసేందుకు బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్‌రావు స్వయంగా రంగంలోకి దిగుతున్నారు. పలు జిల్లాల్లో ఎండిన పంటలను పరిశీలించి రైతులను ఓదార్చనున్నారు. ఆదివారం ఆయన నేరుగా రైతుల వద్దకు వెళ్లి, మీకు మేము అండగా ఉంటామన్న భరోసా కల్పించ నున్నారు. సూర్యాపేట, నల్లగొండ, జనగామ జిల్లాల్లోని పలు మండలాల్లో పర్యటించి, ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించనున్నారు. ఆదివారం ఉదయం 8:30 గంటలకు కేసీఆర్ ఎర్రవెల్లి నుంచి జిల్లాల పర్యటనకు రోడ్డు మార్గంలో బయల్దేరుతారు. జనగామ జిల్లాలోని ధరావత్ తండాకు ఉదయం 10:30 గంటలకు చేరుకుంటారు. అక్కడ ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించనున్నారు. 11:30 గంటలకు సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి మండలం, అర్వపల్లి మండలం, సూర్యాపేట రూరల్ మండలాల్లో పర్యటించి, ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించనున్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు సూర్యాపేట రూరల్ మండలం నుంచి బయల్దేరి.. 1:30 గంటల వరకు సూర్యాపేట నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసుకు చేరుకుంటారు. మధ్యాహ్నం 2 గంటలకు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులోనే లంచ్ చేయనున్నారు. 3 గంటలకు ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 3:30 గంటలకు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు నుంచి నల్లగొండ జిల్లాకు బయల్దేరుతారు. సాయంత్రం 4:30 గంటలకు నిడమనూరు మండలానికి చేరుకుని ఎండిపోయిన పంటలను పరిశీలించనున్నారు. సాయంత్రం 6 గంటలకు నిడమనూరు నుంచి ఎర్రవెల్లికి బయల్దేరనున్నారు. రోడ్డు మార్గం గుండా ప్రయాణించి రాత్రి 7 గంటలకు కేసీఆర్ ఎర్రవెల్లికి చేరుకోనున్నారు.

# మరో ఆప్ మంత్రిని ప్రశ్నించిన ఈడీ

విచారణ నిమిత్తం ఈ రోజే దర్యాప్తు సంస్థ ఎదుట హాజరుకావాలని ఆదేశించింది. దీంతో ఆయన ఈడీ కార్యాలయానికి వెళ్లారు. కేసుకు సంబంధించిన మంత్రిని ప్రశ్నించిన ఈడీ అధికారులు.. ఆయన వాంగ్మూలాన్ని రికార్డ్ చేసినట్లు తెలుస్తోంది. గహ్లోత్ ప్రస్తుతం కేజ్రీవాల్ కేబినెట్‌లో హోం, రవాణా, న్యాయ శాఖ మంత్రిగా ఉన్నారు. మద్యం విధానంపై ముసాయిదాను తయారు చేసే సమయంలో అప్పటి ఆప్ కమ్యూనికేషన్ ఇంఛార్జ్ విజయ్ నాయర్.. గహ్లోత్ అధికారిక నివాసాన్ని వినియోగించుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 1తో ఆయన కస్టడీ ముగియనుంది. ఇటీవల కోర్టు విచారణ సందర్భంగా జడ్జి అనుమతితో సీఎం స్వయంగా తన వాదనలు వినిపించారు. కేవలం నాలుగు వాంగ్మూలాలతోనే తనను అరెస్టు చేశారని పేర్కొన్నారు. ఈ కేసులో ఇప్పటికే పలువురు ఆప్ నేతల ఇళ్లల్లో దర్యాప్తు అధికారులు సోదాలు జరిపారు. కస్టడీలో ఉన్నప్పటికీ సీఎం అక్కడి నుంచే పాలన సాగిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవల తన సహచర మంత్రులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అయితే, కేజ్రీవాల్‌ను పదవి నుంచి తొలగించాలని తాజాగా దిల్లీ హైకోర్టులో మరో పిటిషన్ దాఖలైంది. ఇదే విషయంపై గతవారం కూడా పిటిషన్ దాఖలవ్వగా.. న్యాయస్థానం దాన్ని కొట్టేసింది.


# ఇజ్రాయెల్‌కు అమెరికా రెండు వేల బాంబులు

న్యూయార్క్ (ప్రజామంటలు): ఇజ్రాయెల్ దళాలు గాజాలోని రఫాపై సైనిక దాడులతో విరుచుకుపడుతున్న సమయంలో ప్రపంచ దేశాలతో సహా అమెరికా ఆందోళన వ్యక్తం చేసింది. అయినప్పటికీ తన మిత్రదేశమైన ఇజ్రాయెల్‌కు యుద్ధంలో సహాయ సహకారాలు అందిస్తూనే ఉంది. తాజాగా కొత్త ఆయుధ ప్యాకేజీలో భాగంగా ఇజ్రాయెల్‌కు రెండు వేలకు పైగా బాంబులు, ఫైటర్ జెట్‌లను సరఫరా చేసినట్లుగా అంతర్జాతీయ నివేదికలు వెల్లడిస్తున్నాయి. అంతే కాకుండా వార్షిక సైనిక సహాయంగా 3.8 బిలియన్ డాలర్లను అందజేసింది. కాగా ఇజ్రాయెల్‌కు ఆయుధాల బదిలీపై వైట్‌హౌస్ స్పందించలేదు. వాషింగ్టన్‌లోని ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం కూడా ఈ విషయంపై ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదు. గతేడాది అక్టోబరు 7న దక్షిణ ఇజ్రాయెల్‌పై హమాస్ దాడికి ప్రతీకారంగా గాజాలో ఇజ్రాయెల్ సైనికులు చేపట్టిన అమానవీయ దాడులపై అంతర్జాతీయంగా విమర్శలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో అమెరికా ఇజ్రాయెల్‌కు ఆయుధాలు సరఫరా చేయడం విమర్శలకు దారి తీసింది. గాజాపై జరిగిన దాడుల్లో ఇప్పటి వరకూ 32,000 మంది వ్యక్తులు మరణించినట్లు పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. గాజాలో తక్షణ కాల్పుల విరమణను కోరే తీర్మానంపై ఓటింగ్‌కు అమెరికా దూరంగా ఉంది. ఇజ్రాయెల్‌కు సైనిక నిధులు నిలిపివేయాలని డెమొక్రటిక్ పార్టీలోని కొందరు సభ్యులు జో బైడెన్‌ను కోరినా ప్రభుత్వం వాటిని పెడచెవిన పెట్టింది. గాజాలో కొనసాగుతున్న సంఘర్షణ, ఇజ్రాయెల్ సైనిక దాడికి అమెరికా మద్దతివ్వడంతో అనేక మంది అరబ్ అమెరికన్లు బాధపడుతున్నారని శుక్రవారం ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ బైడెన్ అంగీకరించారు.

# కోలీవుడ్ నటుడు డేనియల్ బాలాజీ కన్నుమూత

## గుండెపోటుతో అర్ధరాత్రి మరణం - దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కోలీవుడ్

చెన్నై, మార్చి 30 (ప్రజామంటలు): కోలీవుడ్ నటుడు డేనియల్ బాలాజీ (48) కన్నుమూశాడు. శుక్రవారం అర్ధరాత్రి గుండెపోటుతో ఆయన మరణించారని కుటుంబ సభ్యులు ప్రకటించారు. అర్ధరాత్రి ఒక్కసారిగా తీవ్రమైన ఛాతినొప్పి రావడంతో తీవ్ర అస్వస్థతకు గురైన డేనియల్ బాలాజీని వెంటనే చెన్నైలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తరలించారు. కానీ మార్గమధ్యమంలోనే డేనియల్ బాలాజీ మరణించినట్లు అక్కడి వైద్యులు తెలిపారు. ఆయన ఇప్పటికీ వివాహం చేసుకోలేదు. డేనియల్ బాలాజీ ఎక్కువగా విలన్ రోల్స్‌లోనే నటించాడు. సౌత్ ఇండియాలోని అన్ని భాషల్లో సుమారు 50కి పైగా చిత్రాల్లో కనిపించిన డేనియల్.. తెలుగులో సాంబ, ఘర్షణ,చిరుత,టక్ జగదీష్, సాహసం శ్వాసగా సాగిపో వంటి చిత్రాలతో తెలుగువారికి దగ్గరయ్యాడు. కమల్ హాసన్ విడుదల కాని సినిమా 'మరుదనాయగం' సెట్స్‌లో యూనిట్ ప్రొడక్షన్ మేనేజర్‌గా బాలాజీ తన సినీ జీవితాన్ని ప్రారంభించాడు. బాలాజీ మొదటి పాత్ర టెలివిజన్ ధారావాహిక 'చితి' , అక్కడ అతను 'డేనియల్' అనే పాత్రను పోషించాడు. 'పిన్ని' పేరుతో తెలుగులో డబ్ అయిన ఈ సీరియల్ ఇక్కడ కూడా పాపులర్‌గా అయ్యింది. ఈ సీరియల్ హిట్ అయిన తర్వాత, అతని రెండవ ధారావాహిక 'అలైగల్'లో , దర్శకుడు సుందర్ ఐ. విజయన్, 'చితి'లో తన పాత్రను తానే పోషించాడని భావించి అతనికి 'డేనియల్ బాలాజీ' అని పేరు పెట్టారు. డేనియల్ బాలాజీకి తెలుగు మూలాలు ఉన్నాయి. ఆయన తండ్రి చిత్తూరు జిల్లాకు చెందిన వ్యక్తి.. కాగా తల్లి తమిళ్ కుటుంబానికి చెందిన వారు. డైరెక్టర్ కావాలని ఫిలిం మేకింగ్ కోర్సు నేర్చుకున్న డేనియల్ బాలాజీ చివరకు నటుడిగా స్థిరపడ్డాడు. కోలీవుడ్ ప్రముఖ డైరెక్టర్ అయిన గౌతమ్‌మీనన్‌తో డేనియల్ బాలాజీకి మంచి స్నేహం ఉంది. గద్దలకొండ గణెళిష్ సినిమాలో సెకండ్ హీరోగా నటించిన అథర్వ మురళితో బంధుత్వం ఉంది. డేనియల్ అమ్మగారి నుంచి అథర్వతో బంధుత్వం ఉంది. ఇకపోతే కుడి చేత్తో చేసిన సాయం ఎడమ చేతికి తెలియకూడదంటారు. కానీ చాలామంది పబ్లిసిటీ చేసుకోవడానికి ఇష్టపడతారు. కొందరు మాత్రమే గుప్తదానాలు చేస్తుంటారు.



అలాంటివారిలో నటుడు డేనియల్ ఒకరు. ఆపదలో ఉన్నామంటూ ఎవరైనా చేయి చాచి అడిగితే చాలు క్షణం ఆలోచించకుండా సాయం చేసేవారు. తను కూడబెట్టిన డబ్బునంతా ఓ గుడి కట్టేందుకు ఉపయోగించారు. తనకంటూ పెద్దగా ఆస్తులు వెనకేసుకోలేదు. సినిమాల్లో విలన్‌గా నటించినా నిజ జీవితంలో మాత్రం హీరోగా బతికారు. ఇంకా ఎంతో జీవితం చూడాల్సిన వ్యక్తి శుక్రవారం గుండెపోటుతో కన్నుమూశారు. అతడి మరణం తమిళ చిత్రపరిశ్రమను కుదిపేసింది. నటుడి కెరీర్ విషయానికి వస్తే.. చిట్టి అనే సీరియల్‌తో తన నటప్రస్థానం మొదలైంది. తమిళ, మలయాళ, తెలుగు భాషల్లో అనేక చిత్రాల్లో నటించారు. స్క్రీన్‌పై విలనిజం పండించే ఈయనకు మనసులో ఎప్పుడూ ఓ కోరిక మెదులుతూ ఉండేది. తనకు డైరెక్షన్ అంటే ఇష్టం. ఆ కోరికతోనే ఇండస్ట్రీకి వచ్చాడని అంటుంటారు. 2014లో తమిళంలో ఓ సినిమా తీసేందుకు సిద్ధమయ్యారు. విషయాన్నే ఆయనే స్వయంగా ఓ ఇంటర్వ్యూలో బయటపెట్టారు. 'స్క్రిప్ట్ రెడీ అయింది. దీన్ని డైరెక్ట్ చేయడంతోపాటు ఓ ముఖ్య పాత్రలో నేను నటించాలనుకుంటున్నాను. వీలు కుదిరితే తమిళంతోపాటు కన్నడ భాషలోనూ ఒకేసారి రూపొందించాలని చూస్తున్నాను. ఈ మూవీకి నా స్నేహితుడు ఎమ్ఆర్ గణెళిశ్ నిర్మాతగా వ్యవహరించనున్నాడు' అని చెప్పారు. ఎందుకోగానీ తర్వాత అది కార్యరూపం దాల్చలేదు. డైరెక్టర్ అవ్వాలన్న కోరిక తీరకుండానే ఆయన ప్రాణాలు విడిచారు. డేనియల్.. సాంబ, ఘర్షణ,చిరుత, టక్ జగదీష్, సాహసం శ్వాసగా సాగిపో వంటి చిత్రాలతో తెలుగువారికీ దగ్గరయ్యాడు.

# నేడు కాంగ్రెస్‌కు.. రేపు ఇతర పార్టీలకు

ఇది రాజకీయ పార్టీలు, ప్రజలకు ఓ హెచ్చరిక. భాజపా అన్ని పార్టీలను నిర్వీర్యం చేయాలని భావిస్తోంది. దాని అజెండా అయిన 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' అసలు ఉద్దేశం 'ఒకే దేశం- ఒకే పార్టీ" అని విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీకి ఐటీ విభాగం నుంచి వరుసగా నోటీసులు వస్తున్నాయి. 2017 నుంచి 2021 మధ్య కాలానికి ఆదాయపు పన్ను(ఐటీ) విభాగం చేపట్టిన పునఃపరిశీలన ప్రక్రియను నిలిపివేయాలంటూ కాంగ్రెస్ దాఖలు చేసిన పిటిషన్లను ఇటీవల దిల్లీ హైకోర్టు కొట్టేసిన విషయం తెలిసిందే. ఆ వెంటనే ఆయా మదింపు సంవత్సరాలకు పెనాల్టీ, వడ్డీ వసూలు నిమిత్తం హస్తం పార్టీకి రూ.1,823 కోట్లు చెల్లించాలంటూ డిమాండ్ నోటీసులు అందాయి. అంతకుముందు 2014-15 నుంచి 2016-17 మధ్య కాలానికి సంబంధించి ఆదాయపు పన్నుశాఖ చేపట్టిన పునఃపరిశీలనను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను కూడా హైకోర్టు తిరస్కరించింది. దీనికి సంబంధించి ఇప్పటికే కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల నుంచి రూ.135 కోట్లను ఐటీ విభాగం రికవరీ చేసింది.

# ఎవరు వెళ్లినా బీఆర్ఎస్‌కు నష్టం లేదు

పార్టీలో గట్టి కార్యకర్తలే మిగిలారు
కాంగ్రెస్ మాయమాటలకు ప్రజలు మోసపోయారు
మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి విమర్శలు

సంగారెడ్డి,మార్చి30(ప్రజామంటలు): ఎవరు వెళ్లినా బీఆర్ఎస్‌కు నష్టం లేదని.. పార్టీలో ప్రస్తుతం గట్టి కార్యకర్తలు మాత్రమే మిగిలారని మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ మంజుశ్రీ రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు, మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. జహీరాబాద్ పార్లమెంట్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ మాయమాటలు నమ్మి ప్రజలు భ్రమతో ఓట్లు వేశారన్నారు. హామీల కోసం ప్రభుత్వ ఖజానా నుంచి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు ఇబ్బందులుపడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను, చేస్తున్న మోసాలను ప్రజల్లో ప్రచారం చేయాలన్నారు. బీజేపీ పదేళ్ల పాలనలో ప్రజల కోసం ఒక్క పని చేయలేదని.. దేశానికి బీజేపీ చేసింది శూన్యమన్నారు. కులాలు, మతాలను అడ్డం పెట్టుకొని బీజేపీ రాజకీయం చేస్తుందని ఆరోపించారు. ఈడీ, సీబీఐ, ఐటీలను ఉపయోగించి ప్రతిపక్షాలను వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు ఎంపీలు ఉండి జహీరాబాద్ ప్రాంతానికి చేసింది ఏమీ లేదన్నారు. ఎంపీగా ఉండి స్వార్థం కోసమే.. వ్యాపారాలు చేసుకోవడానికి తప్ప ప్రజల కోసం చేసిందేమీ లేదన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్ కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. కార్యకర్తలు తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో వచ్చే ఎన్నికల్లో పోరాడి గెలిపించాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్ వేదికగా జహీరాబాద్ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. జహీరాబాద్ ప్రాంత ప్రజాల గొంతుకనై పోరాడుతానన్నారు.

# పిల్లలను చంపి ఆత్మహత్యచేసుకున్న రవి

**కేసులో కీలక నిందితుడు విజయనగరంలో అరెస్ట్ - ఇప్పటికే ముగ్గురిని అరెస్ట్ చేసిన పోలీసులు**

హైదరాబాద్,మార్చి30 (ప్రజామంటలు):



కుమారుల్ని చంపి, ఆత్మహత్య చేసుకున్న తండ్రి కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. హైదరాబాద్‌లో వ్యాపారి రవి మృతి కేసులో ప్రధాన నిందితుడ్ని మోకిల పోలీసులు విజయనగరంలో అరెస్ట్ చేశారు. హైదరాబాద్ నగర శివారు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం మోకిలలో కమిషన్ కోసం వ్యక్తులను చేర్చి, చివరికి మోసపోయానని గ్రహించి రవి ఆత్మహత్య చేసుకోవడం తెలిసిందే. రంగారెడ్డి జిల్లాకు చెందిన వ్యాపారి రవి, అతడి కుమారుల మృతి కేసులో ప్రధాన నిందితుడు, జీఎస్ఎస్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు తిరుపతిరావును పోలీసులు అరెస్ట్ చేశారు. జీఎస్ఎస్ ఫౌండేషన్ నుంచి తిరుపతిరావు ఆన్ లైన్ వేదికగా మనీ సర్క్యులేషన్ స్కీమ్ ప్రారంభించాడు. రూ. 600 కట్టి స్కీమ్ లో చేరడంతో పాటు, మరో ఇద్దరిని చేర్చితే 10 శాతం కమిషన్ ఇస్తానని తిరుపతిరావు అందర్నీ నమ్మించాడు. మొదట రవి ఈ స్కీమ్ లో చేరాడు. ఆపై తనకు తెలిసిని చాలా మందిని ఈ స్కీమ్‌లో రవి చేర్పించాడు. చుట్టుపక్కల గ్రామాల నుంచి కొందర్ని ఈ స్కీమ్ లో చేర్పించాడు. వారి వద్ద నుంచి రవి సేకరించిన నగదు రూ.12 లక్షలను తిరుపతిరావుకు ట్రాన్స్ ఫర్ చేశాడు. మొదట్లో ఆఫర్ డబ్బులు ఇచ్చిన తిరుపతిరావు, ఆపై భారీగా వసూళ్లు రావడంతో రవికి కమిషన్ డబ్బులు ఇవ్వడం నిలిపివేశాడు. తన వద్ద ఉన్న కొంత నగదుతో కొంతకాలం పాటు రవి.. తాను చేర్పించిన వారికి కమిషన్ నగదుగా ఇచ్చాడు. కానీ అసలు మొత్తం తిరిగి చెల్లించకపోవడంతో అంతా రవిని ప్రశ్నించారు. స్కీమ్ ద్వారా డబ్బులు వసూళ్లు చేస్తున్నారంటూ కొందరు జర్నలిస్టులు రవిని వేధించారు. తమకు రూ.25 లక్షల మొత్తం ఇవ్వాలని సైతం బెదరించినట్లు రవి కుటుంబసభ్యులు ఆరోపించారు. ఈ క్రమంలో వేధింపులు భరించలేక రవి తన కుమారులను హాస్టల్ నుంచి ఇంటికి వచ్చి చంపేశాడు. ఆపై తాను ఆత్మహత్య చేసుకున్నాడు. రవి మృతి కేసులో పోలీసులు ఇప్పటికే ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి జైలుకు తరలించి దర్యాప్తు చేపట్టారు.

# అట్టహాసంగా భారతరత్న పురస్కారాలు

**పివికి భారతరత్నను అందుకున్న కుమారుడు**

**నేడు అద్వానీకి ఇంటికి వెళ్లి అందచేయనున్న రాష్ట్రపతి**

న్యూఢిల్లీ, మార్చి 30 (ప్రజామంటలు):







రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో దివంతగ ప్రధాని పివి నరసింహా రావుకు భారతరత్న పురస్కారం అందించారు. ఈ ఏడాది పలువురు ప్రముఖులకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారాలను ప్రకటించింది. వారిలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు, బీహార్ మాజీ సీఎం కర్పూరీ ఠాకూర్, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత ఎం ఎస్ స్వామినాథన్, మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ ఉన్నారు. న్యూఢిల్లోని రాష్ట్రపతి భవన్‌లో ఈ పురస్కారాలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదగా ప్రదానం చేశారు. ఆ పురస్కారాలను వారి కుటుంబ సభ్యులు అందుకున్నారు. ఆ క్రమంలో పీవీ నరసింహారావుకు ప్రకటించిన భారతరత్న పురస్కారాన్ని ఆయన కుమారుడు పీవీ ప్రభాకరరావు అందుకున్నారు. చరణ్ సింగ్, స్వామినాథన్, కర్పూరీ ఠాకూర్‌ల పురస్కారాలను వారి కుటుంబ సభ్యులు అందుకున్నారు. ఈ భారతరత్న పురస్కార కార్యక్రమానికి ప్రధాని మోడీ, అమిత్‌షాలతో పాటు పలువురు కేంద్ర మంత్రులతోపాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అద్వానీకి పురస్కారం ప్రకటించినా ఆరోగ్యం, వయసు పైబడడంతో ఆయన మాజరు కాలేదు. ఆయనకు ఆదివారం నేరుగా ఇంటికి వెళ్లి రాష్ట్రపతి స్వయంగా పురస్కారం అందిస్తారు. ఈ కార్యక్రమంలో ప్రదాని మోడీ కూడా పాల్గొంటారు. ఆలస్యం అయినా మట్టిలో మాణిక్యం పీవీ నరసింహారావు కు భారతరత్న ఇవ్వడం మంచి పని అని ఆయన మనవడు పీవీ సుభాష్ న్యూఢిల్లీలో పేర్కొన్నారు. భారత ప్రధానిగా దేశం కోసం, ప్రజల కోసం ఆయన చేసిన మంచి సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి.. ఆయనకు ఈ పురస్కారాన్ని ప్రకటించిందని తెలిపారు. అయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పీవీ నరసింహారావుకు ఎంత అన్యాయం జరిగిందో అందరికీ తెలిసిందేనని ఆయన చెప్పారు. ప్రధానిగా పీవీ నరసింహారావు చేసిన మంచి పనులను వారి ఖాతాలో వేసుకొని.. చెడు జరిగిందటూ పీవీని అవమానించారని ఆయన ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. అయితే పీవీకి భారతరత్న పురస్కారాన్ని ప్రకటించిన నేపథ్యంలో ప్రధాని మోదీకి ఈ సందర్భంగా సుభాష్ రావు ధన్యవాదాలు తెలిపారు. మా తండ్రి పీవీ నరసింహారావుకు భారతరత్న రావడం చాలా సంతోషంగా ఉందని ఆయన కుమార్తె శారదా దేవి వెల్లడించారు. పీవీకి భారతరత్న ప్రకటించడం పట్ల ఆయన కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

# ఆదాయపు పన్నుశాక నోటీసులతో కాంగ్రెస్ ఆగ్రహం

**విపక్ష పార్టీలను అణచివేసే కుట్ర అని చిదంబరం ఆరోపణ**

న్యూఢిల్లీ, మార్చి 30 (ప్రజామంటలు):

లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఆదాయపు పన్ను అంశంలో కాంగ్రెస్ కు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. 2017-18, 2020-21 మదింపు సంవత్సరాలకు సంబంధించి పెనాల్టీ, వడ్డీ వసూలు పేరిట రూ.1,823 కోట్లు చెల్లించాలంటూ డిమాండ్ నోటీసులు పంపారు. దీంతో నిధులు లేకపోవడంతో మైకోర్టును ఆశ్రయించిన కాంగ్రెస్‌కు ఊరట దక్కలేదు. ఈ క్రమంలో సుప్రీంలో ఐటిశాఖ తీరుపై కేసు వేయాలని కాంగ్రెస్ నిర్ణయించింది. దీనిపై కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరం రాజకీయ పార్టీలను హెచ్చరించారు. ఎన్నికల బాండ్ల ద్వారా భాజపా రూ.8,250 కోట్లు సంపాదించింది. మరోవైపు కాంగ్రెస్ పార్టీపై ఆ ప్రభుత్వం రూ.135 కోట్ల ఫైన్ వేసింది. ఇది రాజకీయ పార్టీలు, ప్రజలకు ఓ హెచ్చరిక. భాజపా అన్ని పార్టీలను నిర్వీర్యం చేయాలని భావిస్తోంది. దాని అజెండా అయిన 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' అసలు ఉద్దేశం 'ఒకే దేశం- ఒకే పార్టీ' అని విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీకి ఐటీ విభాగం నుంచి వరుసగా నోటీసులు వస్తున్నాయి. 2017 నుంచి 2021 మధ్య కాలానికి ఆదాయపు పన్ను(ఐటీ) విభాగం చేపట్టిన పునఃపరిశీలన పక్రియను నిలిపివేయాలంటూ కాంగ్రెస్ దాఖలు చేసిన పిటిషన్లను ఇటీవల దిల్లీ హైకోర్టు కొట్టేసిన విషయం తెలిసిందే. ఆ వెంటనే ఆయా మదింపు సంవత్సరాలకు పెనాల్టీ, వడ్డీ వసూలు నిమిత్తం హస్తం పార్టీకి రూ.1,823 కోట్లు చెల్లించాలంటూ డిమాండ్ నోటీసులు అందాయి. అంతకుముందు 2014-15 నుంచి 2016-17 మధ్య కాలానికి సంబంధించి ఆదాయపు పన్నుశాఖ చేపట్టిన పునఃపరిశీలనను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను కూడా హైకోర్టు తిరస్కరించింది. దీనికి సంబంధించి ఇప్పటికే కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల నుంచి రూ.135 కోట్లను ఐటీ విభాగం రికవరీ చేసింది.

# పార్టీ వీడుతున్న వారిపై అనర్హత

**స్పీకర్‌కు నోటీస్ ఇచ్చేందుకు వచ్చిన బిఆర్ఎస్**

హైదరాబాద్,మార్చి30 (ప్రజామంటలు):

తమ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరాలని భావిస్తున్న,చేరిన వారిపై అనర్హత వేటు వేయాలని బిఆర్ఎస్ భావిస్తోంది. ఇప్పటికే దానం నాగేందర్‌తో పాటు పలవురు కాంగ్రెస్‌లో చేరారు. కడియం శ్రీహరి కూడా కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్దం అయ్యారు. ఈ క్రమంలో చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ యోచిస్తోంది. అనర్హత వేటు వేయించే దిశగా బీఆర్ఎస్ ముందుకు సాగుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కడియం శ్రీహరి స్టేషన్ ఘనపూర్ నుంచి పోటీ చేసి గెలిచారు. లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు తన కూతురు కడియం కావ్యకు టిక్కెట్ కూడా ఇప్పించుకున్నారు. కానీ కొన్ని రోజులకే వారు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరాలని భావిస్తున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన కడియం శ్రీహరిపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్పీకర్‌కు పిటిషన్ ఇచ్చేందుకు అసెంబ్లీకి వచ్చారు. ఆ పార్టీ ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, లక్ష్మారెడ్డి, ముఠా గోపాల్ శనివారం అసెంబ్లీకి వచ్చారు. అయితే స్పీకర్ అందుబాటులో లేరని సిబ్బంది చెప్పడంతో అసెంబ్లీ కార్యదర్శికి పిటిషన్ ఇవ్వాలని నిర్ణయించారు. ఆయన కూడా లేరని చెప్పడంతో ఎమ్మెల్యేలు అక్కడి నుంచి వెనుదిరిగారు.

# మా ఎమ్మెల్యేలను టచ్ చేస్తే అంతే సంగతులు

**48 గంటల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుంది**

**మంత్రి కోమిరెడ్డి వ్యాఖ్యలపై బిజెపి పక్షనేత హెచ్చరిక**



చేరేందుకు సిద్ధంగా ఉన్నారని కోమటిరెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆయన మండిపడ్డారు. మంత్రి వ్యాఖ్యలపై మహేశ్వర రెడ్డి స్పందించారు. ఒక్క బీజేపీ ఎమ్మెల్యేను టచ్ చేస్తే తెలంగాణ రాష్ట్రంలో 48 గంటల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని హెచ్చరించారు. బీజేపీ హైకమాండ్‌తో తెలంగాణ మంత్రులు టచ్‌లో ఉన్నారని మహేశ్వర రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహా ఐదుగురు మంత్రులు సంప్రదింపులు జరిపారని వివరించారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలతో సీఎం రేవంత్ రెడ్డికి నిద్ర కూడా పట్టడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీతో 8 మంది బీజేపీ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారనే మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలను మహేశ్వర రెడ్డి ఖండించారు. కోమటిరెడ్డి తమ్ముడు రాజగోపాల్ రెడ్డి టచ్‌లో ఉన్నాడో లేడో తెలుసుకోవాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిపై సీబీఐ చేత ఎందుకు విచారించడం లేదని మహేశ్వర రెడ్డి నిలదీశారు. రంజిత్ రెడ్డి భూములపై ఆరోపణలు చేశారు.. తర్వాత పార్టీలో చేర్చుకుని పక్కన కూర్చొబెట్టుకున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణ ఎందుకు చేయించడం లేదని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ అంశంపై మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ.. టెలిఫోన్ యాక్ట్ కేంద్ర ప్రభుత్వానిది అయినందున ఆ కేసు సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. బీజేపీ ఎమ్మెల్యేల గురించి మాట్లాడే స్థాయి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లేదని మహేశ్వర రెడ్డి స్పష్టం చేశారు. భువనగిరి ఎంపీ సీటును వెంకట్ రెడ్డి గెలిపించుకోవాలని సవాల్ విసిరారు. చేరికలకు సంబంధించి బీజేపీ గేట్లు తీస్తే కాంగ్రెస్ ప్రభుత్వం 48 గంటలు కూడా ఉండదని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇక్కడ ఏక్‌నాథ్ షిండే పాత్ర పోషించడానికి చాలా మంది నేతలు ఉన్నారని హాట్ కామెంట్స్ చేశారు. రాజీనామా చేసిన తర్వాత ఈటల రాజేందర్ బీజేపీలో చేరారని మహేశ్వర రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఆర్ టాక్స్ వసూల్ చేస్తున్నారని మహేశ్వర రెడ్డి ఆరోపించారు. ఆర్ అంటే రేవంత్, రాహుల్, రాజీవ్.. ఇందులో ఏ పేరుతో ట్యాక్స్ వసూల్ చేస్తున్నారో మాత్రం తెలియదని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు రూ.1500 కోట్లు హైకమాండ్‌కు పంపించారని వివరించారు. మరో రూ.500 కోట్లు పంపించాల్సి ఉందని గుర్తుచేశారు.

# మా పరీక్షలు అయిపోయాయోచ్

హుజూరాబాద్ మార్చ్ 30 (ప్రజామంటలు):



తెలంగాణ వ్యాప్తంగా గత కొన్నిరోజులుగా పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో శనివారం చివరి పరీక్ష అయిన సాంఘిక శాస్త్రం పరీక్షతో పదవ తరగతి పరీక్షలు ముగిసాయి. ఈ సందర్భంగా హుజూరాబాద్ మండలంలోని ఐదు సెంటర్లు అయినా ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, శాతవాహన ప్రైవేట్ స్కూల్, మాంటిస్సోరి ప్రైవేట్ స్కూల్, అలాగే చెల్పూర్ లోని ఉన్నత పాఠశాలలో పరీక్షలు జరిగాయి. పరీక్షలకు సంబంధించి ఉన్నతాధికారులు తగిన ఏర్పాట్లు చేయడంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలన్నీ సాఫీగా జరిగాయి. ముఖ్యంగా ఉన్నతాధికారులు ప్రతి పరీక్ష సెంటర్ ని ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ ఎలాంటి మాస్ కాపింగ్ జరగకుండా చర్యలు తీసుకున్నారు. పరీక్షకు సంబంధించి విద్యార్థులే కాకుండా, తల్లిదండ్రులు కూడా పిల్లలను సెంటర్లలో దింపడం మొదలుకొని తిరిగి తీసుకువెళ్లే వరకు చాలా కష్టపడ్డారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రత్యేక క్లాసులు నిర్వహించి, ఉత్తీర్ణత పెంచడం కోసం కృషి చేశారు. ఈ సందర్భంగా హుజూరాబాద్ పట్టణంలోని స్థానిక విజ్ఞాన్ నెక్స్ట్ జెన్ పాఠశాల విద్యార్థులు పరీక్ష ముగిసిన తర్వాత పాఠశాలకు వచ్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మంచి మార్కులు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విజ్ఞాన్ పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్, డైరెక్టర్ తిరుపతి యాదవ్, ప్రిన్సిపాల్ కొండబత్తిని శ్రీనివాస్, ఉపాధ్యాయులు కోరుకున్నారు.

# గత ప్రభుత్వంలో అన్నీ కుంభకోణాలే

**భార్యాభర్తల ఫోన్లు కూడా ట్యాప్ చేశారు - అక్రమాల నేతలకు శిక్షలు తప్పవన్న షబ్బీర్ అలీ**

కామారెడ్డి, మార్చి 30 (ప్రజామంటలు):



గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్, లిక్కర్ స్కాం, భూ కబ్జా, మని ల్యాండరింగ్ స్కాంలకి పాల్పడిందని.. అందుకే ప్రజలు ఆ ప్రభుత్వానికి బుద్ధిచెప్పారని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీఅన్నారు. వారు చేసిన అన్యాయాలు, అక్రమాలు బయటకు వస్తున్నాయని అన్నారు. ట్యాపింగ్ వ్యవహారంలో భార్యాభర్తల సంభాషణలు కూడా విన్న దుర్మార్గులు అని మండిపడ్డారు. శనివారం నాడు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో కౌన్సిలర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కామారెడ్డి మున్సిపాలిటీలో ఉన్న అవినీతి నేటితో అంతమైందని చెప్పారు. కామారెడ్డిలో అవినీతికి పాల్పడుతున్న మున్సిపల్ చైర్ పర్సన్ పీఠాన్ని గద్దె దించడానికి సహకరించిన కౌన్సిలర్లకి కృతజ్ఞతలు తెలిపారు. భార్య భర్తలు మాట్లాడుకునే విషయాలను గులాబీ పార్టీ నేతలు ఫోన్ టాపింగ్ చేయడం దారుణమన్నారు. త్వరలో తెలంగాణ లోబీఆర్ఎస్ ముఖ్య నాయకులు ఫోన్ ట్యాపింగ్ విషయంలో జైలుకు వెళ్లడం ఖాయమని హెచ్చరించారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఐదు గ్యారంటీలను అమలు చేశామని షబ్బీర్ అలీ అన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో అధికారులపై చర్యలు

**ఇద్దరు అధికారులపై కొనసాగుతున్న విచారణ: ఇద్దరినీ సస్పెండ్ చేసిన డిజిపి**

హైదరాబాద్,మార్చి30 (ప్రజామంటలు):



ఫోన్ ట్యాపింగ్ కేసులో అధికారులపై చర్యలకు ఉన్నతాధికారులు ఉపక్రమించారు. ఈ కేసులో ఇప్పటికే అరెస్ట్ అయిన అడిషనల్ ఎస్పీలు తిరుపతన్న, భుజంగరావులపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు తెలంగాణ డీజీపీ రవి గుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ప్రసుత్తం ఈ అధికారులు కస్టడి విచారణ ఎదుర్కొంటున్నారు. మరోవైపు బంజారా హిల్స్ పోలీస్ స్టేషన్‌లో విచారణ కొనసాగుతోంది. ఇప్పటికే ఫోన్ టాపింగ్‌కు సంబంధించి కీలకమైన ఆధారాలను దర్యాప్తు బృందం సేకరించింది. శనివారం ఉదయం 8 గంటల నుంచి అడిషనల్ ఎస్పీలు తిరుపతన్న, భుజంగారావులను న్యాయవాది సమక్షంలో పోలీసులు విచారిస్తున్నారు. ఇక ఫోన్ టాపింగ్ కేసులో వీరిద్దరు కీలకంగా వ్యవహరించినట్లు తెలుస్తోంది. అలాగే వీరిద్దరి ఫోన్‌లో వాట్సాప్ చాటింగ్‌ని సైతం ఉన్నతాధికారులు పరిశీలిస్తున్నారు. ఇక ఇదే కేసులో మరో ఇద్దరు సిఐలను సైతం పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. రాధా కిషన్ రావు ఇచ్చిన సమాచారం మేరకే ఈ ఇద్దరిని దర్యాప్తు బృందం ప్రశ్నిస్తోంది. రాధాకిషన్‌రావును వారం రోజులపాటు కస్టడీ కోరుతూ నాంపల్లి కోర్టులో పోలీసులు సోమవారం పిటిషన్ వేయనున్నారు. అయితే ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంతో లింకులున్న రాజకీయ నాయకులను త్వరలో విచారణకు పిలిచేందుకు.. నోటీసులు రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది.

# దానం నాగేందర్‌పై వేటు వేయండి

**ఇంకెన్ని రోజులు నాన్చుతారు: ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

హైదరాబాద్,మార్చి30 (ప్రజామంటలు):



బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన దానం నాగేందర్‌పై అసెంబ్లీ స్పీకర్ అనర్హతా వేటు వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కోరారు. శనివారం నాడు తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... మార్చ్ 18వ తేదీన సభాపతిని కలిసి దానం నాగేందర్‌పై అనర్హత పిటిషన్ వేసినట్లు తెలిపారు. దానం నాగేందర్ కాంగ్రెస్‌లోకి వెళ్లారని తాము ఫిర్యాదు చేసి12 రోజులైనా స్పీకర్ నుంచి స్పందన లేదన్నారు. అదనపు అఫిడవిట్ సమర్పించేందుకు సభాపతిని కలిసేందుకు వెళ్తే ఎవరూ లేరని చెప్పారు. కార్యదర్శిపై ఏం ఒత్తిళ్లు ఉన్నాయో... కానీ ఆయన కూడా అందుబాటులో లేరన్నారు. కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థిగా దానం నాగేందర్ పేరును అధికారికంగా ఎలా ప్రకటించారని ప్రశ్నించారు. సభాపతి నిర్ణయం తీసుకొని దానం నాగేందర్‌పై అనర్హతా వేటు వేస్తే దేశం మొత్తం హర్షిస్తారని చెప్పారు. నాగేందర్‌పై చర్య తీసుకుంటే ప్రజాస్వామ్యాన్ని కాపాడిన వారవుతారని అన్నారు. సభాపతి వెంటనే స్పందించాలని.. చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నామన్నారు. నలుగురు ఎమ్మెల్యేలం పోతే కనీసం తమ వినతిపత్రం తీసుకోరా? అని ప్రశ్నించారు. సభాపతి చర్య తీసుకోకపోతే న్యాయస్థానానికి వెళ్తామని హెచ్చరించారు. ఒక పార్టీలో గెలిచి మరో పార్టీలోకి వెళ్లడం ఆ నేతలకు అంత సిగ్గుచేటు ఇంకోటి ఉండదన్నారు. కడియం శ్రీహరి పార్టీ మారడం నమ్మించి గొంతు కోయడమేనని అన్నారు. ప్రజలు ఆయనను చీకొట్టే పరిస్థితికి వచ్చారని చెప్పారు. ఇకపోతే ఎవరూ కడియంలా మాత్రం పార్టీకి ద్రోహం చేయరన్నారు. ఆయన వరంగల్ వెళ్తే ప్రజలు తరిమి కొట్టే పరిస్థితి ఉందన్నారు. పార్టీ నుంచి వెళ్లే నేతలకు రాబోయే కాలంలో అనర్హత వేటు వేస్తామని చెప్పారు. రైతులు లబోదిబోమని ఏడ్చే పరిస్థితి తెలంగాణలో ఉందన్నారు.

# ప్రజలు జగన్ బెండ్ తీయడం ఖాయం


**అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ వేస్తా - శ్రీకాళహస్తి ప్రజాగళం సభలో చంద్రబాబు**

శ్రీకాళహస్తి,మార్చి30(ప్రజామంటలు):

ప్రజలు జగన్ బెండ్ తీయడం ఖాయమైందని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి ప్రజాగళం సభలో ఆయన ప్రసంగించారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా 8 డీఎస్సీలు పెట్టా.. ఐదేళ్ల పాలనలో ఒక్కసారి కూడా డీఎస్సీ వేయలేని పాలన జగన్‌ది అని విమర్శించారు. అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ వేస్తామని చంద్రబాబు ప్రకటించారు. పదవి ఉంటే ఒదిగి పనిచేసిన వ్యక్తి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి అని గుర్తు చేశారు. ప్రజాగళం సభలు జనంతో కళకళలాడుతుంటే.. సిద్ధం సభలు వెలవెలబోతున్నాయి. జగన్ ఓ విధ్వంసకారుడు, అహంకారి, అవినీతిపరుడు. రేణిగుంట విమానాశ్రయాన్ని అంతర్జాతీయ విమానాశ్రయంగా అభివృద్ధి చేశాం. తిరుపతి, చెన్నైలో విమానాశ్రయా లు ఉన్నాయి. నెల్లూరులో కూడా ఓ విమానాశ్రయం నిర్మించాలని భావించా. రేణిగుంటలో ఎన్నో పరిశ్రమలు ఏర్పాటు చేశాం. మనం పరిశ్రమలు తెస్తే వైకాపా నేతలు వాటి నుంచి వసూళ్లు మొదలుపెట్టారు. శ్రీకాళహస్తి, తిరుపతి, కాణిపాకం కలిపి టెంపుల్ టూరిజం ఏర్పాటుకు చర్యలు చేపట్టాం. ఎర్రచందనం స్మగ్లింగ్‌పై ఉక్కుపాదం మోపాం. స్మగ్లర్లకు వైకాపా టికెట్లు ఇచ్చింది. తెదేపా హయాంలో కోతలు లేని కరెంట్ ఇచ్చాం. ఎస్సీ ఎమ్మెల్యేలందరినీ మార్చడం జగన్ మార్క్. తన సామాజిక వర్గానికే డబుల్ ప్రమోషన్ ఇవ్వడం ఆయన మార్క్. ఐదేళ్లుగా గాడితప్పిన పాలనను మేం వచ్చాక సరిచేస్తాం. రాష్టాన్ని వేగంగా అభివృద్ధి పథంలో నడిపిస్తాం. అభివృద్ధి అంటే పేదవాడి ఆదాయం పెరగాలి. మద్య నిషేధం అన్నారు.. దానిపైనే రూ.25వేల కోట్లు అప్పు తెచ్చారు. మా హయాంలో సంక్షేమానికి 19.5శాతం ఖర్చు చేశాం. వైకాపా హయాంలో సంక్షేమానికి 13.5 శాతం ఖర్చు చేశారని విమర్శించారు.

# ఎంపికైతే ఏం చేస్తారో నిలదీయాలి !

పార్లమెంట్ ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ..ఎన్నికయ్యే పార్లమెంట్ సభ్యులు ఏం చేయబోతున్నారో ముందే ప్రకటించాలి. తమ హామీలను ప్రజల ముందుంచాలి. సమస్యలను పార్లమెంటులో ఎలా చర్చిస్తారో చెప్పాలి. ఎందుకంటే పార్లమెంట్‌లో చర్చలకు అవకాశం రావడం లేదు. గత పదేళ్లుగా ఏ అంశాన్ని కూడా చర్చించడానికి బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం ముందుకు రావడం లేదు. ఈ క్రమంలో బిజెపి అభ్యర్థులను ఈవిషయంలో ప్రజలు నిలదీయాలి. మీరు సమస్యలు చర్చించే స్వేచ్ఛను మీకు పార్టీ ఇస్తుందా అని అడగాలి. నియోజకవర్గ సమస్యలను చర్చించే అవకాశం ఏ ఒకక ఎంపికి కూడా రావడం లేదు. పార్లమెంట్ సమావేశాలు ఎన్నిసార్లు జరిగినా మొక్కుబడిగా ముగించేస్తున్నారు. ఏటా రెండుమూడు సార్లు సమావేశాలు జరుగుతున్నా ప్రధాన సమస్యలపై చర్చించేందుకు అధికార బిజెపి ముందుకు రావడం లేదు. గొప్పలు చెప్పుకుంటున్న బిజెపి నేతలు కూడా ప్రజల సమస్యలపై చర్చించాలన్న ఇంగితాన్ని ప్రదర్శించడం లేదు. పార్లమెంట్ ఉన్నదే ప్రజల సమస్యలపై చర్చించడానికి అన్న స్పృహ లేకుండా కాలాన్ని గడిపేశారు. కొత్తగా 400 సీట్లు అన్న లక్ష్యంతో ఎన్నికల బరిలోకి దిగుతున్న బిజెపి ఇందుకు తగిన హామిని ఇస్తుందా అన్నది చూడాలి. పార్లమెంట్ సమావేశాలు మొక్కుబడిగా జరుగుతున్న వేళ..ఎంపిలను ఎన్నుకుని ఏం లాభం అన్న అనుమానం కలుగుతోంది. ఈ తరహా ప్రజాస్వామ్యం ఆందోళనకరం కాక మరోటికాదు. ప్రజలు అనేకానేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. పెట్రో ధరల దాడితో సామాన్యులు అతలాకుతలం అవుతున్నారు. ధరలు దాడి చేస్తున్నాయి. జిఎస్టీ పేరుతో బాదేస్తున్నారు. ఇవన్నీ ఎవరికి చెప్పుకోవాలి. ఎవరు వీటిని చర్చించి నిర్ణయిస్తారు. కేవలం పార్లమెంటుకు మాత్రమే చర్చించే అవకాశం ఉంది. కాబట్టి ఎంపిలు ఇప్పటినుంచి ఈ సమస్యలపై సిద్దంగా ఉండాలి. పార్లమెంటులో తమకు మెజార్టీ ఉందికదా అని అధికారపార్టీ సమస్యలపై ఇంతకాలం పెద్దగా చర్చకు పూనుకోలేదు. ఇంతకన్నా దారుణం ఉండదు. నిజానికి దేశంలో నేటికీ పంటల కొనుగోళ్లకు సంబంధించి స్పష్టమైన విధానాలు లేవు. మద్దతు ధరలకు సంబంధించి స్పష్టమైన విధానాలు లేవు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను ఎలాగైనా కొనుగోలు చేసి... వాటిని ప్రజలకు చేర్చాలన్న విధానాలూ లేవు. పంటల కొనుగోళ్లకు సంబంధించి జాతీయ విధానం, ఆహార పంటల ఎగుమతుల విధానాలను అమలు చేయడం లేదని వ్యవసాయ నిపుణులు ఎప్పటినుంచో మొత్తుకుంటు న్నారు. కందుల కొనుగోళ్లకు సంబంధించి ఇప్పటివరకు స్పష్టత లేదు. మార్క్‌ఫెడ్ రంగంలోకి దిగలేదు. ఇప్పటికే రైతులు పంటను అమ్మడానికి సిద్దం చేశారు. ఓవైపు కందిపప్పు ధరలు అమాంతంగా పెరుగు తున్నా.. కందులకు మాత్రం ధరలు మాత్రం రైతులకు దక్కడం లేదు. మార్కెట్‌లో సామాన్యులకు పప్పుల ధరలు అందనంతగా పెరిగాయి. సాగుచట్టాలను బలవంతగా రుద్దేందుకు యత్నించిన కేంద్రం ..పంటల కొనుగోళ్లకు సంబంధించి జాతీయ విధానాలను నేటికీ రూపొందించడంలేదు. నిజానికి సాగుచట్టాల్లో ఇవన్నీ పొందుపర్చి ఉంటే ఆందోళనలు జరిగి వుండేవి కాదు. ఏ రాష్ట్రంలో ఏ పంట పండుతుందో లెక్కలు వేయాలి. ఏపంట పండించాలో కూడా లెక్కలు వేయాలి. దేశానికి ఏ పంటలు అవసరమో ప్రణాళిక సిద్ధం చేయాలి. కానీ అలా జరగగడం లేదు. పార్లమెంటులో ఈ సమస్యలపై సమగ్రంగా చర్చించడం లేదు. రాజ్యాంగం మేరకు అవసరమైనన్ని రోజులు సమావేశాలు నిర్వహించడం, తమకు అనుకూలమైన బిల్లులు రూపొందించడం..ముగించడం అన్న ప్రక్రియను బిజెపి ఎంచుకుంది. ఇది ఎవరికి లాభమో ప్రజలు ఆలోచన చేయాలి. ఇకపోతే ఎన్నికల ముందు గ్యాస్, పెట్రో ధరలను తగ్గించడం, తరవాత పెంచుతూ పోతే ప్రజలు ఏం కావాలన్న కనీస జ్ఞానం కూడా పాలకులకు ఉండడం లేదు. ఈ దేశంలో అనుత్పాదక రంగాలను పెంచి పోషిస్తున్నారు. దుబారా ఖర్చులు చేస్తున్నారు. వీటి గురించి ఎవరు కూడా నిలదీయడం లేదు. బ్యాంకులను ముంచినోళ్లను.. కంపెనీలు పెట్టి రుణాలు ఎగ్గొట్టినోళ్లను వెనకేసుకుని వస్తున్న మోడీ ప్రభుత్వం రైతులకు సంబంధించి ఆమోదయోగ్య విధానాలను మాత్రం రూపొందించడం లేదు. పంటల కొనుగోళ్లను రాష్ట్రాలకు వదిలేయడం వల్ల ధాన్య సేకరణ అన్నది ఇప్పటికీ ఓ మిధ్యగా మారింది. మిర్చి,పత్తి, వరి తదితర పంటలకు సేకరణ విధానం లేక పోవడంతో రైతులు నష్టపోతున్నారు. పంటలు మార్కెట్‌కు తరలిస్తున్నా..గిట్టుబాటు ధరలు రావడం లేదు. ఈ దశలో వారివద్దనుంచి పంటలను కనీస మద్దతు ధరలకు కొనుగోళ్లు చేసేలా చర్యలు తీసుకోవాలి. వారిని ఆదుకునేందుకు ఎంత సాయం చేసినా దేశ అభివృద్ధికి పునాది పడినట్లే. రైతుల్లో నైరాశ్యం నెలకొంటే దేశానికే ప్రమాదం. ఇది గమనించని పాలకులు తాము అనుసరిస్తున్న విధానాల వల్ల వ్యవసాయం భారంగా మారుతోంది. పంటలు పండించిన రైతులను ఆదుకునేందుకు కేవలం పంటలను మద్దతు ధరలు ఇచ్చి కొనుగోలు చేయాలని ఏటా ఆందోళన లు చేస్తున్నా, రోడ్డెక్కుతున్నా ప్రభుత్వాలకు చీమకుట్టినట్లు కూడాలేదు. తమ పంటను కొనుగోలు చేయాలంటూ ఆందోళనలకు దిగడం పరిపాటే అన్న ధోరణిలో ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంది. ధరలు పెరుగుతున్నా పండిన పంటను ప్రజలకు చేరువ చేయడంలో ప్రభుత్వం విఫలం అవుతోంది. ఇలాంటి ఆందోళనలు లేకుండా ముందస్తు చర్యలకు ఉపక్రమించడం లేదు. సహకార సంఘాలు, మార్కెట్ కమిటీలు ఉన్నా లాభం లేదన్న పరిస్థితి ఏర్పడింది. సిసిఐ, మార్క్‌ఫెడ్ లాంటి సంస్థలు ఉన్నా న్యాయం జరగడం లేదు. ఇలా ఎంతకాలం రైతులు ఆందోళనలకు దిగాలో పాలకులు చెప్పాలి. ఇవన్నీ చెప్పుకోవడానికి వేదిక లేదు. చర్చిద్దామంటే పార్లమెంటులో అవకాశం ఇవ్వడం లేదు. అందువల్ల ఎన్నికల ముందే ప్రజలు పార్లమెంట్ చర్చలపై నిలదీయాలి. అప్పుడే పాలకులుగా ఉన్నవారు,ఓట్లు అడుగుతున్న వారు తప్పులు గుర్తిస్తారు. పాలకులంటే దేవలోకం నుంచి దిగివచ్చినట్లుగా చూసే రోజులు పోవాలి. ప్రజాస్వామ్యంలో కూడా రాచరిక పోకడలను అనుసరిస్తున్న వారికి ఓటుతో బుద్ధి చెప్పాలి. ప్రజలు కూడా తాయిలాలకు లొంగి ఓటేసినంత కాలం ఇలాంటి దౌర్భాగ్యపు పాలన తప్పదు. అందువల్ల తాయిలాలకు లొంగకుండా సమస్యలపై నిలదీసే ధైర్యం తెచ్చుకోవాలి.



## గృహిణి..

ఆ కలువ కళ్ళు విచ్చుకొంటే
బాలభానుడు నడిచి వచ్చినట్టే
అలసిన దేహం తిరిగి ఆయత్తమైతే
క్యాలెండర్లో కొత్తతేదీ మొలిచినట్టే
శుచిగా అగ్నిహోత్రుడ్ని రగిలిస్తే
బతుకుబండి పట్టాలెక్కినట్టే
పొగలుగక్కే పదార్థాలు వండివార్చితే
ఆకలి కడుపుల్లో అమృతం కుర్సినట్టే
ఈ సృష్టికి కాకపోయినా ఆమె
ఒకింటికి మాత్రం సూత్రధారి!
పిల్లలకు విద్యాబుద్ధులు నెరిపే
మాతృమూర్తిజి
పెద్దలకు శుశ్రూషలందించే
అమృతమూర్తి
మగనికి సగం కాదు సమస్తం
గడియారమే తెల్లబోయేలా..
పిల్లలకు విద్యాబుద్ధులు
పెద్దలకు సమస్త సేవలు
కట్టుకున్నవాణ్ణి లాలించి పాలించడం
ఉద్యోగినిగా తన విధి నిర్వహణ
యా దేవీ సర్వభూతేషు అని
సామాన్య గృహిణి శక్తి స్వరూపిణిలా
అన్ని రూపాల్లో దర్శనమిస్తుంది...

- భీమవరపు పురుషోత్తమ్
రాజమండ్రి. 9949800253

# అయారాం గయారామ్ లతో నాయకులు అందలం ఎక్కేరా?

### అధికారం కోసం ప్రజలను గొర్రెల చేస్తున్న నాయకులాడే రాజ్యమా ?
### గెలుపు గుర్రాల పేర, ఆర్థిక పరిపుష్టి ఉన్నవారికి అగ్ర తాంబూలం
### జండా మోసిన కార్యకర్తల దారి గోదారేనా?
### పార్టీలకు షాక్- మీడియా యాగేనా?

**(సిరిసిల్ల రాజేందర్ శర్మ, 9348422113)**

ఏళ్ల తరబడి పార్టీల సిద్ధాంతాలను నమ్మి, ప్రజల్లోకి తీసుకెళ్లిన కార్యకర్తలు, నాయకుల పరిస్థితి ఈ రోజుల్లో ఆయోమయంగా మారింది. పార్టీయే తమ జీవితం అనుకోని, ఆస్తులు అమ్ముకొని, కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకొన్న వారి గురించి ఆలోచించే పరిస్థితిలో పార్టీ అగ్ర నాయకత్వం లేదనే ఇప్పటి పరిస్థితులు చెపుతున్నాయి. అది ప్రాంతీయ పార్టీ అయినా, జాతీయ పార్టీ అయినా, పెట్టుబడిదారులనే పార్టీలోకి తెచ్చుకొని, అధికారాన్ని అందిస్తుంటే, ఇక ఇన్నాళ్ళూ పార్టీనే నమ్ముకొన్న కార్యకర్తలు, నాయకులు ఎదగడానికి బదులుగా, రోజు కూలీలుగా మారిపోతున్నారేమ అనే సందేహం కలుగుతుంది.

ప్రభుత్వాలు మారినప్పుడల్లా రాజకీయ నాయకులు పార్టీలు ఫిరాయించడం సమకాలీన రాజకీయాల్లో సహజమైంది. మీడియా భాషలో వీరిని లి ఆయా రాం గయారామ్‌లి గా పిలుస్తారు. వీరు అధికారపక్షం వైపే దృష్టి నిలిపి ఆ పార్టీలోకి దుంకడమును జంప్ జిలానీలు అంటూ మరో పేరు సార్థకమైంది.

**ఇంతకు ఆయారాం గయారాం వలన ప్రయోజనం ఎవరికి?**

చాలావరకు రాజకీయ నాయకులు తమ రాజకీయ మనుగడ కోసం కొందరు తమ ఆస్తిపాస్తులను కాపాడుకోవడానికి మరింకొందరికి ఇలాంటి పరిస్థితులు ఎదురవుతాయనేది లోక విదితమే. పలువురు ప్రజాప్రతినిధులకు తమకు ఉన్న ఆర్థిక వ్యవస్థలు (విద్యాసంస్థలు, పరిశ్రమలు, మరికొన్ని వ్యాపారాలు) ఇలా వాటిని కాపాడుకోవడానికి, తమ మునగడ కొనసాగడానికి పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతున్నారనేది వాస్తవం.

ఇలాంటి వాళ్ళ వల్ల పార్టీలకు ఎంత ప్రయోజనం ఉంటుందో ఆయా పార్టీలకే తెలవాలి. కానీ జంప్ జిలానీలు గతంలో పదవులు నిర్వహించి ప్రస్తుతం మాజీలుగా ఉన్నవారే ఎక్కువమంది ఉంటారు. ఈ మాజీలతో కుల పరంగానో లేదా గత పదవి ద్వారానో లేదా వారికి ప్రజలతో ఉన్న ప్రజా సంబంధాలు ఉపయోగపడకపోతాయా? అని లేదా ఆర్థికంగా ఉన్నవారు మాజీలు అయినా వారి ద్వారా పార్టీల ఫండ్ పొంది ఉన్నత పదవులు కట్టబెడుతున్నారనేది అందరికీ తెలిసిన విషయంగా భావించవచ్చు. తమ పార్టీల్లోకి జంప్ జిలానీ చేరికలు పెరుగుతున్నాయి. ప్రతిపక్ష పార్టీలను బలహీనపరచడానికి కూడా ఉపయోగపడుతుందని అంతేగాకుండా దీని ద్వారా అధికారం కోల్పోయిన పార్టీకి ఓటు వేసి వృథా చేయడం ఎందుకనే భావన కల్పించేలా ఆయారాం గయా రామ్ ల ద్వారా ఓటర్లలో ఓ మానసిక భావన కల్పించడానికి పనికి వస్తుంది.

**పార్టీలు మారిన వ్యక్తులతో ఆ పార్టీకి షాక్- మీడియా సృష్టి**

ఈ విధంగా ప్రతినిత్యం ఆయారామ్ గయారామ్ ల వలన మీడియా పతాక శీర్షికలు నిండి పత్రికల ద్వారా కొంత ప్రచారంలో సైతం ఉపయుక్తంగా ఉంటుందనేది ఓ నమ్మకం. ఏది ఏమైనప్పటికీ ప్రస్తుత రాజకీయాల్లో ఆయారాం గయా రామ్ లు జంప్-జిలానిల హవా కొనసాగేలా మీడియా ప్రచారం ఎంతగానో వారికి దోహదపడు తుందనుటలో ఎలాంటి సందేహం లేదు.

**రాజకీయాల్లో విలువల పాతర**

కేవలం చేరికలను మాత్రమే ప్రోత్సహించే అన్ని రాజకీయ పార్టీలు జంప్ జిలానిలా వ్యక్తిగత లక్షణాలు, విలువలను ప్రాతిపదికగా తీసుకునే రోజులు కనుమరుగైనాయి. గెలుపు గుర్రాలను, డబ్బు ఖర్చు చేసే సామర్థ్యం ఉన్నవారికి సీట్లు కేటాయించడంతో ఆయా రాం గయారామ్ లా ప్రాధాన్యత పెరుగుతుందనేది నిర్వివాదాంశం. విలువలకు, నైతికతకు, నమ్మకానికి విలువలు లేని ఈ రోజుల్లో ప్రజాస్వామ్యమంతా ధనస్వామ్యంగా మారిన మన దేశంలో ఇంకా రాజ్యాంగ విలువలు, సామాన్యుల హక్కులకు బద్రత ఉంటుందా అనే సందేహం సామాన్యులలో కలగడంలో సందేహం లేదేమో? ప్రజలు మేల్కొని ఈ ఆయా రాం -గయా రామ్ ల పని పట్టకపోతే, వారికి మిగిలేది ఉచిత బియ్యం లాంటి పూట గడవడానికి అడుక్కొనే ఉచిత పథకాలే తప్ప ఆత్మగౌరవం, ఆత్మాభిమానం మాత్రం కాకపోవచ్చు.






## కథల రచయితలకు ఆహ్వానం

గత రెండున్నార సంవత్సరాలుగా "ప్రజా మంటలు" జాతీయ దినపత్రికలో ప్రతిరోజూ ఒక పిల్లల కథను ప్రచురిస్తున్నవిషయం తెలిసిందే. రెండు తెలుగు రాష్ట్రాలలోని పేరున్న రచయితలతో పాటుగా, కొత్త రచయితలు, విద్యార్థులు కూడా తమ కథలను పంపుతున్నారు. ఒక రచన ప్రచురించడానికి కనీసం 20-30 రోజులు పడుతుందని గ్రహించండి. ప్రచురణ విషయంలో ఉత్తరప్రత్యుత్తరాలకు తావు లేదు. మీ రచనలను నెట్ బ్రౌజింగ్ చేసుకొని www.prajamantalu.com లో ప్రతి రోజు చదువుకోండి. మీరు కూడా మీ కథలను హామీ పత్రంతో, ఈమెయిల్ కు పంపండి.
mantalukathalu@gmail.com

# బుద్ధిమంతుడు

తిమ్మాపూర్ గ్రామంలో ఎల్లయ్యబి మల్లమ్మ దంపతులకు ఒక్కగానొక్క కొడుకు హర్షవర్ధన్. చాలా గారాబం చేసేవారు .ఇది అదనుగా భావించిన హర్షవర్ధన్ తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టేవాడు. తాను అడిగింది తెచ్చివ్వాలని మారం చేసేవాడు. కాదనలేక కొడుకు కోరికను తీర్చేవారు. తన ఈడు పిల్లలు అందరూ బడికి వెళ్తూ ఉంటే హర్షవర్ధన్ ఇంటివద్ద కాలక్షేపం చేసేవాడు .తల్లిదండ్రులు బడికి వెళ్ళమని ఎంత చెప్పినా ఏదో ఒక కారణం చెప్పి తప్పించుకునేవాడు. ఇది తల్లిదండ్రులకు అంతులేని బాధను కలిగించింది. ఏ విధంగానైనా తమ కొడుకును బడికి వెళ్లేలా చేయాలని తల్లిదండ్రులు ఇద్దరు ఆలోచన చేశారు.

ఒకరోజు హర్షవర్ధన్ వాళ్ళ అమ్మ బడికి వెళ్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులతో తన కుమారుడు గురించి, బాధ పడుతూ చెప్పింది. అందుకు ప్రధానోపాధ్యాయులు "మీరేం బాధ పడకండి . మీ కొడుకును రోజు బడికి వచ్చే విధంగా నేను చూస్తానని" చెప్పి పంపించాడు. అదే రోజు సాయంత్రం హర్షవర్ధన్ ఇంటికి ప్రధానోపాధ్యాయులు తన కారులో రక రకాలైన బొమ్మలు, చాక్లెట్స్ బిస్కెట్స్



తీసుకెళ్ళాడు. తమ ఇంటికి కారులో ఎవరో వచ్చారని హర్షవర్ధన్ పరుగెత్తుకుంటూ వచ్చాడు.

ఇంట్లోకి వెళ్లి చూస్తే తమ ప్రధానోపాధ్యాయులను చూసి ఆశ్చర్య పోయాడు హర్షవర్ధన్. "హర్షవర్ధన్ నీకు పుట్టినరోజు శుభాకాంక్షలు" అంటూ తను తెచ్చిన బొమ్మలను, చాక్లెట్లను ఇచ్చాడు. తనకు పుట్టినరోజు సందర్భంగా బొమ్మలను చాక్లెట్లను కానుకగా ఇచ్చే సరికి నోట మాట రాలేదు హర్ష వర్ధన్ కు.ఇవన్నీ నాకేనా? మళ్లీ తీసుకుంటారా? అని అమాయకంగా అడిగాడు. లేదు ఇవన్నీ నీకే. "ఇంకా నీకు ఇలాంటివి రోజు ఇస్తాను" అని ప్రధానోపాధ్యాయులు చెప్పగానే "నిజంగానా సార్" అన్నాడు .అవును కానీ నువ్వు నాకు ఒకమాట ఇవ్వాలి. అదేమిటి సార్? అన్నాడు హర్షవర్ధన్.

నువ్వు ప్రతి రోజూ పాఠశాలకు వస్తానని మాట ఇవ్వాలి .ఈ మాట వినగానే కొన్ని క్షణాలు మౌనంగా ఉండి, సరే సార్ రోజు బడికి తప్పకుండా వస్తానని మాటిస్తున్నాను. కానీ రోజు చాక్లెట్లు ఇవ్వాలి, ఇస్తారు కదా అన్నాడు. తప్పకుండా అని ప్రధానోపాధ్యాయులు చెప్పి వెళ్లిపోయాడు. ఆరోజు రాత్రి హర్షవర్ధన్ బాగా ఆలోచించాడు .నిజంగా నేను రోజు బడికి వెళ్లి చదువుకుంటే ఇలాంటి చాలా పొందవచ్చు అని మనసులో అనుకున్నాడు. రాత్రి పడుకునే ముందు" అమ్మా నన్ను రేపు తొందరగా లేపు బడికి పోవాలి నేను రోజు బడికి పోతానమ్మ" అని చెప్పగానే, తల్లి చాలా సంతోషించింది. రోజు హర్షవర్ధన్ బడికి వెళ్లడం, ప్రధానోపాధ్యాయులు గారిచే చాక్లెట్లు తీసుకోవడం, చదవడం హర్షవర్ధన్ లో పూర్తిగా మార్పు వచ్చింది . క్రమంగా చదువు పట్ల శ్రద్ధ కలిగి మంచి విద్యార్థిగా పేరు తెచ్చుకున్నాడు. తమ కొడుకు బుద్ధిమంతుడయ్యాడని తల్లిదండ్రులు చాలా సంతోషపడ్డారు.

**నీతి: సోమరితనం వద్దు బిచదివే ముద్దు**

**యాడవరం చంద్రకాంత్ గౌడ్**
**సిద్దిపేట, 9441762105**

## కవులకు గమనిక

ప్రజా మంటలు

ఇవి ఎన్ని "కల" రోజులు.
కవులు సమాజాన్ని కదిలించాలి. అందుకే,
ప్రజలను చైతన్యవంతం చేసే కవితలను
ఆహ్వానిస్తున్నాం.
మీ కవితలు ఎన్నికల అంశానికే పరిమితమై
సామాజిక అంశాలను స్పృశిస్తూ,
10-15 లైన్లకు మించకుండా
ఈ కింది ఈమెయిల్ కు పంపండి.
mantalukathalu@gmail.com
వీటిని ప్రతిరోజూ "ప్రజా మంటలు"
తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రచురిస్తాం.

-ఎడిటర్



## ఆర్థిక రంగానికి అంబేద్కర్ దిశానిర్దేశాలు విస్మరించలేనివి

### సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్

**జగిత్యాల మార్చి 30 (ప్రజామంటలు):** 1935 ఏప్రిల్ 1 న రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఏర్పడింది. కాగా, దానికి ముందున్న దేశ ఆర్థిక వ్యవస్థ,బ్యాంకింగ్ వ్యవస్థ ఎదుర్కొన్న సమస్యలు, సంక్షోభాల రీత్యా ఆ కేంద్రీయ బ్యాంక్ ఏర్పాటు ద్వారా అంబేద్కర్ భారత దేశానికి చేసిన దిశానిర్దేశం విస్మరించ లేనివని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు. శనివారం ఆయన జిల్లా కేంద్రంలో అసోసియేషన్ కార్యాలయంలో అంబేద్కర్ –ఆర్థిక వ్యవస్థకు దిశానిర్దేశం అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్ లో ప్రధాన వక్తగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ.... 1932 లో డాక్టర్ డిగ్రీ కోసం అంబేద్కర్ చేసిన పరిశోధన ఆధారంగా ద ప్రాబ్లమ్ ఆఫ్ రూపీ గ్రంధం అప్పటి ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి బాటలు వేసిందన్నారు. భారతీయ రిజర్వు బ్యాంకు ఏప్రిల్ 1న తన 89 వ వార్షికోత్సవం జరుపుకుంటున్న దృష్ట్యా ఆర్బీఐ వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని ప్రముఖంగా ఉంచాలని, ఆ మహనీయునికి అంజలి ఘటించాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు హన్మంత్ రెడ్డి, బొల్లం విజయ్, ఎం.డి. యాకూబ్, కోశాధికారి వి. ప్రకాష్ రావు, పట్టణ అధ్యక్షుడు పి. సతీశ్ రాజ్, కార్యదర్శి మానాల కిషన్, కోశాధికారి సింగం గంగాధర్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు బి. రాజేశ్వర్, మెట్ పల్లి అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి తదితరులు ఉన్నారు.

# ధర్మపురి క్షేత్రంలో భక్తజన సందోహం

## అవధులు దాటిన భక్తి పారవశ్యం

రామ కిష్టయ్య సంగన భట్ల – 9440595494



**ధర్మపురి మార్చ్ 30 (ప్రజామంటలు):** దక్షిణ కాశీగా, హరిహర క్షేత్రంగా, నవనారసింహ క్షేత్రాలలో ఉత్కృష్ట మైన రాష్ట్రంలో సుప్రసిద్ధ పుణ్య క్షేత్రంగా, గోదావరి తీరస్థ పవిత్ర తీర్థంగా పేరెన్నికగన్న ధర్మపురి క్షేత్రంలో నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీ నర సింహ (ఉగ్ర, యోగానంద, శ్రీ వెంకటేశ్వర స్వాముల బ్రహ్మోత్సవాల సందర్భంగా శని వారం ధర్మపురి పట్టణంలో భక్తి పారవశ్యం అవధులు దాటింది. "తడి బట్ట స్నానాలయ్యో నరసయ్యా, నీ గుళ్ళో పూజలయ్యో, చంకనా బాలాలయ్యో నరసయ్యా, నెత్తిమీద ముళ్ళాలివిగోబీ గండి దాటి మేమొస్తిమో నరసయ్యా, గట్టెక్కించి మమ్ము దోలవో" అంటూ జానపద బాణీలలో రాష్ట్రేతర ప్రాంతాల నుండి ఏతెంచిన భక్తుల భగవన్నామ స్మరణలతో, గీతాలా పనలతో క్షేత్రం మారు మోగింది. ఔరంగాబాద్, చంద్రాపూర్, నాందేడ్ లాంటి సుదూర ప్రాంతాల నుండి ప్రత్యేక మరియు ఆర్టీసి బస్సులలో ప్రాచీన వంశ పారంపర్య ఆచార క్రమంలో వచ్చిన భక్తులు పవిత్ర గోదావరి నదిలో మంగళ స్నానాలు ఆచరించి, దర్శనార్థం ఆలయాల ముందు వేచి నిలుచున్నారు. ప్రధానాలయాలలో పంచోపనిషత్ యుక్త ప్రత్యేక పూజలు, నిత్య కళ్యాణ, ప్రత్యేక పూజలు దేవస్థాన ఆస్థాన వేద పండితులు రమేశ్ శర్మ, ముత్యాల శర్మ అర్చకులు నంబి శ్రీనివాసా చార్య, నేరేళ్ల శ్రీనివాసా చార్య, నరసింహ మూర్తి, రమణాచార్య, అశ్విన్, వంశీ, విజయ్, కిరణ్, వామన్, మోహన్, సంబంధిత ఆల యాల అర్చకులు, దేవ స్థానం ఎసి, ఈఓ శ్రీనివాస్, ఉత్సవ కమిటీ చైర్మన జక్కు రవీందర్, సభ్యుల పర్యవేక్షణలో నిర్వహించారు. ముఖ్యంగా కోరిన కోర్కెలు తీర్చే ప్రధాన దైవమైన శ్రీ యోగానంద లక్ష్మీనరసింహ ఏకాంత ఉత్సవ సందర్భంగా మూల విరాట్టులను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు.

**దేవస్థానంలో మెక్కులు తీర్చుకున్న భక్తులు:**
బ్రహ్మోత్సవాలలో అంతర్భాగంగా శని వారం వంశపారంపర్య ఆచార ఆచరణ నేపథ్యంలో రాష్ట్రం నలుమూలలనుండే కాక, మహారాష్ట్ర తదితర సుదూర ప్రాంతాలనుండి ఎతెంచిన భక్త జనం దేవస్థానంలో మెక్కులు తీర్చుకున్నారు. రథోత్సవ అనంతరం నిర్వహించే స్వాముల ఏకాంతోత్సవ వేడుకలలో భాగస్వాములు కావడం సనాతన సాంప్రదాచారణ కాగా, సుదూర ప్రాంతాలనుండి ఏటా సాంప్రదాయాలను ఆచరిస్తున్న భక్తులు పిల్లా పాపలతో గోదావరి నదికి మూటా ముళ్ళే నెత్తిన పెట్టుకు వచ్చిన భక్తులు, మంగళ స్నానాలను ఆచరించి, గోదావరి మాతను అర్చించి, దాన ధర్మాదులను ఆచరించి, వివిధ ఆలయాలలో దైవ దర్శనాలు చేసుకున్నారు. ప్రధానంగా నారసింహ ప్రధానాలయంలో కోడె మెక్కులు, గండా దీపం, పట్టినామాలు, కోరమీసాలు తదితర మెక్కులు తీర్చుకుని, స్వామి సన్నిధిలో తమ కోర్కెలు తీరా లని ముడుపులు కట్టారు.

**గోదావరిలో ఘనంగా చక్ర తీర్థం:**
శ్రీయోగానంద, ఉగ్ర నారసింహ, శ్రీవేంకటేశ్వర స్వాముల బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్ర వారం రాత్రి గోదావరి నదిలో స్వామి వారల చక్రతీర్థం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముప్వురు స్థానిక దైవాల రథాలను ప్రధాన రహదారి గుండా నంది విగ్రహ చౌరస్తా వరకు ఊరేగింపు జరిపిన అనంతరం రాత్రి 8.30 గంటలకు మంగళ వాద్యాలు, వేద మంత్రాల మధ్య స్వాముల ఉత్సవ విగ్రహాలను గోదావరి నది పైభాగం వరకు భక్త జనం తోడురాగా తీసుకవెళ్ళి నదినీటి సమీపాన ఆసీనుల గావించారు. అవభృత స్నానాలు ఆచరించిన అనంతరం స్వాములకు షోడశో పచార పుజలు గావించారు. స్వాముల పాదాలు స్పృశించిన నదీజలాలను భక్తులపై సంప్రోక్షణగా వించారు. దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ , కార్యనిర్వహణాధికారి శ్రీనివాస్, దేవస్థాన యాజ్ఞికులు పురుషోత్తమా చార్య, ఆస్థాన వేద పండితులు బొజ్జా రమేశ శర్మ, వివిధ ఆలయాల అర్చకులు, వేద పండితులు, దేవస్తాన ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, కమిటీ బాధ్యులు, సిబ్బంది, భక్తులు యేడాదికో సారి మాత్రమే రథోత్సవం నాటి రాత్రి నిర్వహించే అపురూప కార్యక్రమంలో భాగస్వాములైనారు. ఆ తర్వాత సాంప్రదాయా చణ ప్రకారం మధ్వాచారి పవన్ కుమార్, సందీప్ ఇళ్ళలో పూజలందుకుని, రాత్రి విందు భోజనం ఆరగించి, ఊరేగింపుగా దేవస్థానానికి తిరిగి వచ్చిన అనంతరం పుష్పయాగం కార్యక్రమాన్ని నిర్వహించి, దైవాలను కీర్తించారు. సంతాన ఫలాపేక్ష గలిగిన వారికి మాల ధారణగా వించారు. ఎస్ ఐ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

**దేవస్థానానికి గణనీయ ఆదాయం:**
బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవస్థానానికి గణనీయ ఆదాయం చేకూరింది. ఈ నెల 20నుండి 29 వరకు 10రోజులకు గాను వివిధ టికెట్ల ద్వారా 21,15,864 రూపాయలు, ప్రసాదాల ద్వారా 23,06,840 రూపాయలు, అన్నదానం ద్వారా 6,57,802 రూపా యలు మొత్తం 50,80,506 రూపాయల ఆదాయం లభించింది. గత సంవత్సరం మొత్తం రూ 47,74,139 రూపాయ లు లభించా యి. ఈ ఏడు 3,06,367 రూపాయలు అదనపు ఆదాయం సమకూరినట్లు ఏ సీ ఈ ఓ శ్రీనివాస్ సంకటాల తెలిపారు.



**పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్**

**జగిత్యాల మార్చ్ 30 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో శనివారం స్వామివారి కల్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇదిలా ఉండగా మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ దంపతులు కళ్యాణ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు స్వామి వారి శేష వస్త్రాలతో సత్కరించి కళ్యాణ అక్షితలు అందజేశారు.

## ఘనంగా శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ వేడుకలు

**పాల్గొన్న ఎంపీ అరవింద్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు డా. భోగ శ్రావణి ప్రవీణ్**



**జగిత్యాల మార్చి 30 (ప్రజామంటలు):** పట్టణంలోని స్థానిక శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవంలో నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ తో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా. బోగ శ్రావణి. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు, జగిత్యాల పట్టణ అధ్యక్షులు రంగు గోపాల్,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు కొక్కు గంగాధర్ మరియు విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఘనంగా రేణుక ఎల్లమ్మ టెంపుల్ వార్షికోత్సవ వేడుకలు



**సికింద్రాబాద్ మార్చి 30 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ పద్మారావు నగర్ లోని శ్రీసాయిబాబా టెంపుల్ పక్కనున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు నేడు ఆదివారం జరగనున్నాయి. ఉదయం అమ్మవారికి ప్రత్యేక మహాఅభిషేక పూజలతో పాటు అమ్మవారి కళ్యాణాన్ని నిర్వహించనున్నారు. ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు గుర్రం పవన్ కుమార్ గౌడ్ హాజరుకానున్నారు. వీరు పూజల్లో పాల్గొంటారని ఆలయ కమిటీ నిర్వాహకులు ఎం.సాయిరాం చారి, ఎం.హరిబాబు చారి లు తెలిపారు. శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా భక్త జనులకు అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. విశేష సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకొని, అమ్మవారి కరుణా కటాక్షలకు పాత్రులు కావాలని సాయిరామ్, హరిచారి లు కోరారు.

# రైతులు సహజ ఎరువులు వాడాలి

### దేశ్ పాండే ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు సలహాలు, సూచనలు



**భీమదేవరపల్లి మార్చ్ 30 (ప్రజామంటలు):** మండలంలోని రసూల్ పల్లి గ్రామంలో దేశ్ పాండే ఫౌండేషన్ (బిసిఐ) ప్రాజెక్ట్ సిద్దిపేట్ క్లాస్టర్ (హుస్నాబాద్ ) ఆధ్వర్యంలో కమ్యూనిటీ ఈవెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పి.యు కో. ఆర్డినేటర్ మిడిదొడ్డి శ్రీకాంత్ మాట్లాడుతూ%ో%. దేశ్ పాండే ఫౌండేషన, బిసిఐ ప్రాజెక్టు ఆధ్వర్యంలో కార్యక్రమాలను వివరించారు. భూసార పరీక్షలు చేసి, నేలలో జీవన ఎరువులు, సహజ ఎరువులు వాడాలని, వీటితోపాటు, జీవ శిలీంద్ర నాశిని ట్రైకో డెర్మా వి రెడీ, పి.ఎస్.బి లాంటి జీవన ఎరువులు రైతులు వాడాలని సూచించారు. రసాయనిక ఎరువులను తగ్గించుకోవాలని, అధిక ఘాడత పురుగు మందుల వల్ల కలిగే నష్టాలను వివరించారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాన్ని ఆర్జించే విధంగా సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ స్టాప్ భూక్య రాజేష్, రైతులు సారయ్య, సంజీవ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ఆంజనేయ స్వామి స్థిర ప్రతిష్ట



**జగిత్యాల మార్చి 30 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలోని మంచినీళ్ల భావి వద్ద గల గుండు ఆంజనేయ స్వామి ఆలయ ఆవరణలో ఆంజనేయస్వామి విగ్రహ స్థిర ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. ఉదయము, పుణ్యాహవాచనము, గణపతి పూజ, నవగ్రహ స్థాపనము, ఆంజనేయ విగ్రహానికి పల, క్షిర అభిషేకం, మన్యు సూక్త హవనం నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు .వైదిక క్రతువులు ఆలయ ప్రధాన అర్చకులు సిరిసిల్ల. పార్థసారథి శర్మ, రాధాకృష్ణశర్మ, కేదార్ శర్మ, పాలేపు చంద్రశేఖర్ శర్మ నిర్వహించారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ అడవాల జ్యోతి లక్ష్మణ్ దంపతులు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి దంపతులు తదితరులు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాతగా వ్యవహరించిన జూపల్లి తిరుపతి దంపతులు, జూపల్లి వెంకటేష్ దంపతులు, కుటుంబ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## పలువివాహ వేడుకల్లో పాల్గొన్న శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు

**మహదేవపూర్ మార్చ్ 30 (ప్రజామంటలు):** మహదేవపూర్ మండలం బెగ్లూర్ గ్రామం లోని కారు గౌరీదేవి శ్రీను ల పుత్రిక లహరి కిరణ్ కుమార్ ల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన శ్రీ పాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు మరియు రాపల్లి కోట గ్రామంలో నవతెలంగాణ రిపోర్టర్ లచయ్య కుమారుని కి వివాహం కాగ నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ వివాహ వేడుకల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు ఎంపీపీ బి రాణి బాయి పిఎసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతయ్య కాటారం ఎంపీపీ పంత కాని సమ్మయ్య కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు కటకం అశోక్ యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వద్ద ట్రాఫిక్ పై అధికారుల సమీక్షా




**సికింద్రాబాద్ మార్చ్ 30 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్రాంతంలో నెలకొన్న ట్రాఫిక్ రద్దీ, ప్రయాణీకుల సమస్యలు, తదితర అంశాలపై పలువురు ఉన్నతాధికారులు శనివారం ఆయా శాఖల అధికారులతో కలసి సమీక్షా నిర్వహించారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కు నిత్యం వేల సంఖ్యలో ఆటోలు, ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాలు వస్తూ పోతుంటాయి. ప్రతిరోజు వేలాది వాహనాలతో రైల్వే స్టేషన్ కు వచ్చే ప్రయాణీకులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపద్యంలో ప్రతిరోజు ఎదుర్కొనే ట్రాఫిక్ రద్దీని నివారించడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి అధికారులు సమావేశంలో చర్చించారు. సమావేశంలో సిటీ ట్రాపిక్ డిప్యూటీ కమిషనర్ ఎల్.సుబ్బరాయుడు, అడిషనల్ డీసీపీ ట్రాఫిక్ రంగారావు, నార్త్ జోన్ ఏసీపీ శంకర్ రాజు, గోపాలపురం ఎస్.హెచ్.వో. వెంకటరాములు, మహంకాళి ఎస్.హెచ్.వో. ఉపా శంకర్, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఇన్ స్పెక్టర్ సరస్వతీ పాల్గొన్నారు.

## మంత్రి పొన్నంకు సన్మానం



**ఇబ్రహీంపట్నం మార్చి 30 (ప్రజామంటలు):** రాష్ట్ర ఆర్టీసీ రోడ్డు రవాణా శాఖ. బీసీ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ను జగిత్యాల జిల్లా సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మికుల జిల్లా అధ్యక్షులు చెట్ల చంద్రశేఖర్ గౌడ్. ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు నేరెళ్ల సుభాష్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి మంత్రిని సన్మానించారు. హైదరాబాదులోని మంత్రి నివాసంలో శనివారం కలిసి పుష్ప కానీ అందించి గీత కార్మికుల పలు సమస్యలు తెలిపారు. స్పందించిన మంత్రి ఎలక్షన్ల తర్వాత సమస్యలపై చర్చిస్తామని మాట ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ప్రత్యేకంగా మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.



వేములవాడ రాజరాజేశ్వర స్వామి, రాజరాజేశ్వరి దేవి ల రథాలను ఆలయం ముందు నుండి పురవీధుల గుండా ఊరేగిస్తూ, రథోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికపై కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



వేలేర్ మార్చ్ 30 (ప్రజామంటలు): హైదరాబాద్ బంజార హిల్స్ రోడ్ నెం 12 మినిస్టర్స్ క్వార్టర్స్ లోని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నివాసంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ప్రతీ ఒక్కరూ కడియం శ్రీహరి గారు ఏ నిర్ణయం తీసుకున్న తమ సంపూర్ణ మద్దత్తు ఉంటుందని ముక్త కంఠంతో నినదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.... బిఆర్ఎస్ పార్టీ ఒడిదుడుకులను ఎదుర్కొంటుంది. బిఆర్ఎస్ పార్టీ నాయకులు చాలా మంది అయోమయంలో ఉన్నారు. అరూరి రమేష్ వద్దు అంటేనే కడియం కావ్యకు టికెట్ ఇచ్చారు. పార్టీ ఒడిదుడుకులలో ఉన్నా పోటీ చేయాలనీ అనుకున్నాం. ఉమ్మడి వరంగల్ జిల్లాలో చాలా మంది నాయకులు పార్టీని వీడి ఇతర పార్టీలలో చేరారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ చాలా వరకు బలహీన పడింది. వరంగల్ పార్లమెంట్ పరిధిలోని నాయకుల నుండి ఎలాంటి సహకారం లభించలేదు. సమావేశాలు ఏర్పాటు చేద్దాం అంటే ఏవేవో కారణాలు చెబుతున్నారు. వరంగల్ పార్లమెంట్ స్థానంలో బిఆర్ఎస్ పార్టీకి పరిస్థితులు బాగాలేవు. నా వెంట ఉన్న నాయకులు, కార్యకర్తలు 10ఏళ్ళు అధి కారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నట్లుగానే ఉన్నారు. ఇప్పుడు అధికారంలో లేక ప్రతిపక్షంలో ఉన్నాం. అలాగే స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గాన్ని ఇంకా ఎంతో అభివృద్ధి చేసుకోవాల్సి ఉంది. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నిలబెట్టుకోవాల్సి ఉంది. మొదటిసారి పోటీ చేస్తున్న కడియం కావ్యను ఓడిపోయే పార్టీ నుండి పోటీ వద్దు అనుకున్నాం. ఎవరిని అడగకుండానే ఈ నిర్ణయం తీసుకున్నాం. నియోజకవర్గ నాయకులు పెద్ద మనసుతో మమ్మల్ని క్షేమించాలి. కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేయమని పిలుపు వస్తుంది. నిన్న ఏఐసిసి ప్రతినిధులు, పిసిసి ప్రతినిధులు వచ్చి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. మా నియోజకవర్గ నియోజకవర్గ నాయకులను, కార్యకర్తలను అడిగిన తర్వాతే నిర్ణయం చెబుతానని చెప్పాను. మీ అందరి అభిప్రాయం మేరకే నా నిర్ణయం ఉంటుంది. మీ అందరి సహకారంతోనే నేను ముందుకు వెళ్తాను. నేను ఇంకా పార్టీ మారముందుకే నాపై తీవ్రమైన విమర్శలు చేస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ ఎవరికీ కూడా అన్యాయం చేయలేదు. తాటికొండ రాజయ్య గాని, అరూరి రమేష్ గాని, పసునూరి దయాకర్ పార్టీ మారినప్పుడు ఎవరూ మాట్లాడలేదు. కానీ ఇప్పుడు అందరు మాట్లాడుతున్నారు. ఈ స్థాయిలో విమర్శలు ఎందుకు విమర్శలు చేస్తున్నారో మీరు అర్థం చేసుకోవాలి. ఎంత ఎక్కువగా విమర్శలు వస్తే అంత ఎక్కువ బలం ఉందని అర్థం. అవకాశలు అందరికి వస్తాయి... కానీ వచ్చిన అవకాశాలను ఏవిధంగా ఉపయోగించుకున్నాం అనేదే ముఖ్యం. కొంత మంది నెలల తరబడి పార్టీలో చేరతామని వాళ్ల ఇళ్ల చుట్టూ తిరిగారు అయినా చేర్చుకోలేదు. కానీ వాళ్లే మన ఇంటికి వచ్చి పార్టీలో చేరమని అడుగుతున్నారు. కొంత మంది వచ్చిన అవకాశాలను చెడగొట్టుకొని ఎదుటి వాళ్లపై విమర్శలు చేస్తున్నారు. నా 10 సం.రాల బిఆర్ఎస్ ప్రస్థానంలో ఒక్క తప్పు కూడా చేయలేదు. ఎలాంటి అవినీతి, అక్రమాలకు పాల్పడలేదు. రియల్ ఎస్టేట్, భూ కబ్జాలు చేయలేదు. నేను ప్రయివేట్ యూనివర్సిటిలు పెట్టుకులేదు. నన్ను విమర్శించే నైతిక అర్హత ఏ ఒక్కరికి లేదు. 30సంవత్సరాల నా రాజకీయ జీవితంలో నాపై ఒక్క కేసు కూడా లేదు. చాలా మంది పార్టీని, ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని విచ్చలవిడిగా ఆస్తులు కూడబెట్టుకున్నారు. నన్ను ప్రశ్నించే హక్కు ఒక్క స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు మాత్రమే ఉంది. అంతేకాని ఎవరికి కూడా నన్ను విమర్శించే స్థాయి గాని, అర్హత గాని లేదు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు నేను జీవితాంతం రుణ పడి ఉంటాను. నన్ను ఆశీర్వదించినట్లే నా కూతురు ను ఆశీర్వదించాలి. నా బిడ్డను మీ చేతుల్లో పెడుతున్నా. మీ ఇంటి బిడ్డగా, అక్కగా, చెల్లీగా నిండు మనసుతో ఆశీర్వదించాలి.

**కడియం కావ్య మాట్లాడుతూ..**

కడియం అంటే ఒక వ్యక్తి కాదు.... వ్యవస్థ అని ఇప్పుడు అందరికి తెలుస్తుంది. మీ అభిమానం, సహకారం ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలి. కడియం కు ఉన్న ఆస్తి ఏంటి అంటే అది నియోజకవర్గ ప్రజలే. నీతి, నిజాయితీలే అయన అంతస్తులు. అందరూ ఆస్తులను కాపాడుకోవడానికి పార్టీలు మారుతారు.... కానీ కడియం శ్రీహరి గారు మాత్రం నియోజకవర్గ కార్యకర్తలను కాపాడుకోవడానికి పార్టీ మారుతున్నారు. ఇంకా పార్టీ మారముందుకే ఒక్కక్కరు ఏవిదంగా విమర్శిస్తున్నారో చూస్తున్నాం. ఎవరు ఎలాంటి వారు అనేది ఈరోజుతో తెలిసిపోయింది. మీ అందరి సహకారంతో మీ ముందుకు వస్తున్నాను. మీ ఇంటి బిడ్డగా నన్ను నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరుతున్నాను. మీ అందరికి సేవ చేసే అవకాశం నాకు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను అన్నారు.

## తెలంగాణ చేనేత ఐక్య వేదిక జగిత్యాల జిల్లా అధ్యక్షురాలు భీమనాతి శారద కు సన్మానం



జగిత్యాల మార్చ్ 30 (ప్రజామంటలు): జగిత్యాల జిల్లా నూతనంగా మహిళా విభాగం అధ్యక్షురాలు గా ఎన్నికైన శ్రీమతి భీమనాతి శారద సన్మానం కార్యక్రమం. ఈ సందర్భముగా అధ్యక్షురాలు భిమానాతి శారదా మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ గారు నా పైన నమ్మకంతో జిల్లా బాధ్యతను ఇచ్చినందుకు ధన్యవాదములు తెలిపినారు. మహిళల ను సంఘటితము చేసి ముందుకు తీసుకవెళ్ళుటకు నా వంతుగా కృషి చేస్తానని తెలిపినారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర కార్యదర్శి కొక్కుల గణేష్, జిల్లా అధ్యక్షులు సిరిసిల్ల సురేష్, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు దాసరి సుభాష్, కార్యదర్శి అంకం భూమయ్య, ఉపాధ్యక్షులు కొక్కుల ప్రభాకర్, సహాయ కార్యదర్శి కస్తూరి సహాబ్ రాజన్న, నాచుపెల్లి గ్రామ అధ్యక్షులు ఘన్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు. జిల్లాలోని మండల వారీగా కమిటీలు ఏర్పాటు చేస్తానని తెలిపారు.



జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారిని శనివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్

## హనుమాన్ విగ్రహ స్థిర పతిష్టలో పాల్గొన్న డా. బోగ శ్రావణి ప్రవీణ్ దంపతులు



జగిత్యాల మార్చ్ 30 (ప్రజామంటలు): పట్టణంలోని స్థానిక శ్రీ గుండు అభయాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ స్థిర విగ్రహం ప్రతిష్ట మహొత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల్ నియోజకవర్గ ఇన్చార్జ్ డా. బోగ శ్రావణిప్రవీణ్. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ యువమోర్చా అధ్యక్షులు వినీత్ గౌడ్, జ్ఞానేశ్వర్, శ్రీకాంత్ (టిల్లు), జంగిలి రాజేష్, కొత్తకొండ రాజేష్, ధీరజ్, మధు, తేజ మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంకు విరాళం అందజేసిన దాతలు

కొడిమ్యాల మార్చ్ 30 (ప్రజామంటలు): కొడిమ్యాల మండల కేంద్రంలో నిర్మాణం జరుగుతున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం కు కరీంనగర్ వాస్తవ్యులు మాడిశెట్టి లక్ష్మీపతి, భాగ్యలక్ష్మి కొడుకు కోడలు: ప్రవీణ్, పావని మనుమడు – మనువరాలు : అర్జున్ , సితార ల కుటుంబం ఆలయనికి "శాశ్వత చందా దారులు" గా 27,000 రూపాయలు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయానికి ధన రూపేనా సహకరించిన దాతలకు అర్చకులు నాగరాజు రమేష్ స్వామివారి తీర్థ ప్రసాదములు అందజేసి మంగళ శాసనములతో ఆశీర్వదించారు. ఆలయ నిర్మాణానికి , అభివృద్ధికి సహకరించిన దాతల కుటుంబానికి ఆలయ నిర్మాణ కమిటీ తరపున, భక్తుల తరపున, గ్రామస్తుల తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## ఓటర్లు.. జర సోచాయించండ్రీ



ఎన్నికలు నగారా మ్రోగింది
రాజకీయ క్రీడ మరలా
మొదలైంది..!
పకృతిని పది కాలాపాటు కాపాడే
నిస్వార్ధమైన నేతను ఎన్నుకొనే
సమయం ఆసన్నమైంది..!

క్షణానికో ముఖం మార్చగల
స్వార్థ నేతలు సభలు సమావేశాల్లో
తెగ సందడి చేసే సమయం ఆసన్నమైంది..!

నేతలు ఇంటి ముంగిట సాగిలబడి
పొర్లు దండాలు పెడతూ
అన్నిటికీ మేము ఉన్నామంటూ
హామీల వర్షంలో తడిసి ముద్ద చేసే
సమయం ఆసన్నమైంది..!

ఐదు సంవత్సరాలకో సారి తొంగి చూస్తు
వచ్చే స్వార్థ రాజకీయ నాయక మాటల మాంత్రికులు
వచ్చే సమయం ఆసన్నమైంది..!
పకృతిని పది కాలాపాటు కాపాడే
నిస్వార్ధమైన నేతను
ఎన్నుకొనే సమయం ఆసన్నమైంది ఓటర్లారా...!

మందుకి, డబ్బుకి దాసోహం కాకుండా
భావి తరాల భవిష్యత్తు గురించి ఆలోచిస్తూ...
మనం వేసే ఓటు ప్రపంచ పుటాలపై
పునాదులు అవ్వాలి.

శ్రీమతి మంజుల పత్తిపాటి (కవయిత్రి)
చరవాణి 9347042218



## వడ్డెరులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అడ్లూరి కి వినతి

గొల్లపల్లి మార్చ్ 30 (ప్రజామంటలు): వడ్డెరులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్ కుమార్ వినతి పత్రం అందచేసిన వడ్డెర సంఘము రాష్ట్ర కార్యదర్శి శివరాత్రి తిరుపతి, ఎమ్మెల్యే విప్పు అడ్లూరి లక్ష్మన్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసి వడ్డెర్లకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు, ఆనంతరం తెలంగాణ వడ్డెర సంఘము రాష్ట్ర కార్యదర్శి శివరాత్రి తిరుపతి, మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల మేనిఫెస్టోలో వడ్డెర కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని వెల్లడించి ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశంలో 16 కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి వడ్డెర కులాన్ని మర్చిపోవడంపై అసంతృప్తి చెందిన వడ్డెర కులస్తులంతా వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు కోసం తెలంగాణ రాష్ట్రంలోని 119 మంది ఎమ్మెల్యే మంత్రులకు వినతి పత్రాలు అందిస్తున్నామని అన్నారు. పార్టీలు మారుతున్నాయి, పాలకులు మారుతున్నారు. వడ్డెర్ల జీవితాలు మాత్రం మారడం లేదు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి వడ్డెర కులాన్ని ఎస్టీలో చేర్చుతామని బహిరంగ సభలో ప్రకటించారు. తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడ్డాక అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ వడ్డెర కులాన్ని ఎస్టిలో చేర్చాలని వడ్డెర సంఘం నాయకులు పలు సార్లు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది అనేక మర్లు కలెక్టర్ ఆఫీసులు అసెంబ్లీ ముట్టడి చేసినారు అయినా ఫలితం లేకుండా పోయింధి. కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల మేనిఫెస్టోలో వడ్డెర కులానికి వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి సరిపడా నిధులు కేటాయిస్తామని అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పలుమార్లు రాహుల్ గాంధీ గారు వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేరుస్తామని బహిరంగ సభలో ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వడ్డెర్లను ఎస్టిలో చేర్చాలని అనేక సందర్భాల్లో ప్రస్తావించారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వడ్డెర జీవితాలు మారుతాయని కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర వ్యాప్తంగా వడ్డెరులు అండగా ఉండి ఓట్లు వేసి గెలిపించారు ఏదేమైనప్పటికీ తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొల్లపెల్లి పట్టణ అధ్యక్షులు మగని మహేష్, దండ్ల లక్ష్మణ్, గండికోట విజయ్, శివరాత్రి శరత్, పాల్గొన్నారు.

## లేబర్ క్యాంప్ లో ప్రవాసి మిత్ర ఆధ్వర్యంలో హెల్త్ అండ్ సేఫ్టీ పై కార్మికులకు అవగాహన

హైదరాబాద్ మార్చ్ 30 (ప్రజామంటలు): లేబర్ క్యాంప్ లో ప్రవాసి మిత్ర అధ్వర్యంలో హెల్త్ అండ్ సేఫ్టీ పై కార్మికులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ యూఏఈ దుబాయ్ అధ్యక్షులు బత్తిని రాజాగౌడ్, మాట్లాడతూ%ొా%. వివిధ రంగాలలో కార్మికులుగా, గల్ఫ్ లో, పనిచేస్తున్న సమయంలో హెల్త్ పై శ్రద్ధ అవసరం కావున మనం సేఫ్టీ గా పని చేస్తు ఉండాలని కోరారు. ఆరోగ్యం పై శ్రద్ధ అవసరం అని. ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ యూఏఈ దుబాయ్ అధ్యక్షులు బత్తిని రాజాగౌడ్ అన్నారు. కార్మికులు రాజాగౌడ్ కు సనుమనం చేశారు, రాజా గౌడ్ మాట్లడుతూ.... గల్ఫ్ కార్మికులు, ఉద్యోగులు, గాల్ఫ్ లో చదువుతున్న, విద్యార్థులు, కార్మికుల పేర్లు రేషన్ కార్డు నుండి తొలగించకుండా చూడాలని, కార్మికుల పిల్లలకు గురుకుల పాఠశాలలో ప్రత్యేక ప్రవేశాలు ఇవ్వాలని, ప్రతి మండల కార్యాలయంలో గల్ఫ్ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక అధికారిని నియమించాలని కార్మికులు కోరారు ఈ మధ్య అనారోగ్యం గురుఆయిన కార్మికులు తమ సమస్యలను ,ప్రవాస మిత్ర లేబర్ యూనియన్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వ దృష్టికి తీసకెళతానని రాజాగౌడ్ అన్నారు.



# జిలుగుల గ్రామంలో నవగ్రహాల ప్రతిష్ఠాపన
## దాత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్

**ఎల్కతుర్తి మార్చ్ 30 (ప్రజామంటలు):**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం జిలుగుల గ్రామంలోనీ హనుమాన్ టెంపుల్ లో మూడు రోజులపాటు నవగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం పెద్ద ఎత్తున అంగరంగ వైభవంగా గ్రామ ప్రజలు జరుపుకుంటారని హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్ అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని హనుమాన్ టెంపుల్ లో నవగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమానికి నవగ్రహాలను బహుమానం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్ మాట్లాడుతూ నేను పుట్టి పెరిగిన ఊరుకు ఏదో ఒకటి చేయాలనే సంకల్పంతో నేడు గ్రామంలోని హనుమాన్ టెంపుల్ లో టెంపుల్ కమిటీ యొక్క సూచనల మేరకు నవగ్రహాలను బహుమానం ఇవ్వడం జరిగిందని.. ఆ ముక్కోటి భగవంతుల దైవ ఆశీస్సులతో మరిన్ని కార్యక్రమాలు చేయడానికి తోడ్పడుతానని తెలిపారు ఈ నవగ్రహాల దేవుళ్ళ





ఆశీస్సుతో గ్రామంలోని ప్రజలు పాడి పంటలతో , సుఖశాంతులతో ప్రజలందరూ ఆనందంగా జీవించాలని అభివృద్ధి గా ముందుకు సాగాలని కుటుంబ సమేతంగా హోమ పూజ కార్యక్రమంలో ఆ భగవంతుడునీ వేడుకున్నానము అని, ఆ దైవానుగ్రహ ఆశీస్సులు నాపై ఉండినట్లయితే గ్రామానికి మరింత సేవా కార్యక్రమాలు చేయడానికి ముందు ఉంటానని గ్రామానికి నవగ్రహాలను బహుమానంగా ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ టెంపుల్ కమిటీ సభ్యులు గౌరవ సభ్యులు పెద్ది శ్రీనివాస్ రెడ్డి జిలుగుల హనుమాన్ గుడి చైర్మన్ అధ్యక్షులు కత్తిల లింగారావు ఉపాధ్యక్షులు పల్లె రాజయ్య సభ్యులు ముష్కే కుమార స్వామి ఆరెపల్లి సమ్మయ్య తంగళ్ళపల్లి జయ దుగ్యాల లింగారావు సభ్యులు పోతూ లింగారెడ్డి రావుల రాములు గ్రామ సలహాదారులు పెద్దిరాని రావుల ప్రదీప్ రావుల రమేష్ పెద్ది కిషన్ రెడ్డి జోగిరెడ్డి చంద్రయ్య ఆరేపల్లి రాజయ్య మనోహర్రావు గ్రామ ప్రజలు యువతీ యువకులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# శ్రీగట్టు మల్లన్న హుండీ లెక్కింపు

**వేలేరు మార్చ్ 30 (ప్రజామంటలు):**
వేలేర్ మండలం మల్లికుదుర్ల గ్రామంలోని శ్రీ గట్టు మల్లికార్జున స్వామి దేవస్థానంలో శనివారం హుండీలు 30న ఉదయం హుండిలు విప్పి లెక్కించగా రూ. 2,32,192 ఆదాయం వచ్చిందని కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వరరావు తెలిపారు. దేవాదాయ శాఖ పరిశీలకులు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో లెక్కించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అర్చకులు వినయ్ శర్మ మరియు ఒగ్గు పూజారులు, భక్తులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఎన్నిక
## చైర్ పర్సన్ గా బుస నాగమణి ఎన్నిక

**ధర్మపురి మార్చ్ 30 (ప్రజామంటలు):**
ధర్మపురి మండలం లోని ఆరెపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆరెపల్లి లో శనివారం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఎన్నిక నిర్వహించి పాఠశాల చైర్ పర్సన్ బుస నాగమణి మరియు కన్వీనర్ గా బెజ్జంకి నితిన్ కుమార్ ను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయుడు బెజ్జంకి నితిన్ కుమార్ మరియు చైర్ పర్సన్ బుస నాగమణి మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేసి మహిళా స్వయం సహాయక సంఘాల సేవల్ని ఉపయోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక మౌలిక సదుపాయాలకు సంబంధించిన పనులను అమలు చేయడం, పర్యవేక్షించడం, బలోపేతం చేయడం, నిర్వహించడం, విద్యార్థులకు పాఠశాల యూనిఫారాలు, మధ్యాహ్న భోజనం వంటివి అందజేయడంతోపాటు అన్ని ప్రభుత్వ పాఠశాల్లో పారిశుద్ధ్య పనులను చూసుకోవడం అమ్మ ఆదర్శ కమిటీల ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మ్యాన పవన్ కుమార్, గుగ్గిల సరోజ, దుంపేట చామంతి, విద్యార్థుల తల్లులు , మహిళలు పాల్గొన్నారు.






జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ తండ్రి ప్రముఖ న్యాయవాది హనుమంతరావు అనారోగ్యంతో నిన్న మరణించగా వారి నివాసంలో కలిసి కుటుంబ సభ్యులను పరామర్శించిన కోరుట్ల ఎమ్మెల్యే డా. సంజయ్, దంత వైద్యులు డా. ఏలేటి శైలెందర్ రెడ్డి , నాయకులు, తదితరులు.



బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ ను కాంగ్రెస్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన ఇంచార్జ్ దీపాదాస్ మున్షి. పాల్గొన్న చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, పెద్దపల్లి ఎంపి అభ్యర్థి వంశీ కృష్ణ

# దామెర గ్రామంలో సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పించిన ఎస్సై గోదారి రాజుకుమార్

**ఎల్కతుర్తి మార్చ్ 30 (ప్రజామంటలు):**
ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామంలో గ్రామ పంచాయతీ కూడలి వద్ద సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పించిన ఎస్సై గోదారి రాజు కుమార్ ఈ మధ్యకాలంలో ఎన్నో వచ్చే మెసేజ్లకు గాని ఇలాంటి లక్కీ కూపన్లు వచ్చినాయి చేపట్టినప్పటికీ స్పందించకుండా ఉండాలని తెలిపారు ఇలాంటి లింకులు మెసేజ్లు ఓపెన్ చేసిన మన డేటా మొత్తం నేరగాళ్ల చేతికి చిక్కుతుందని తెలిపారు. యువకులు ఆటో డ్రైవర్లు అత్యాశకు పోయి మోసాలకు గురి కావద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో దామెర సర్పంచ్ చల్లా రవీందర్ రెడ్డి, ఆటో డ్రైవర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# సినిమా

## సిందీప్ కిషన్ కొత్త మూవీ వైబ్




'ఊరుపేరు భైరవకోన' సినిమాతో ఈ ఏడాది హిట్ కొట్టాడు టాలీవుడ్ హీరో సందీప్ కిషన్. వి.ఐ.ఆనంద్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం ఫిబ్రవరి 16న విడుదలై రూ.40 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా అనంతరం మరో క్రేజీ ప్రాజెక్ట్ అనౌన్స్ చేశాడు సందీప్. 'ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ', మిషన్ ఇంపాసిబుల్' లాంటి సూపర్ హిట్ సినిమాలు తీసిన స్వరుప్ ఆర్ఎస్జే దర్శకత్వంలో సినిమా చేయబోతున్నాడు. ఈ సినిమాకు వైబ్ అని టైటిల్ పెట్టాగా.. ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ను మేకర్స్ విడుదల చేశారు. వైబ్ ఫస్ట్ లుక్ గమనిస్తే.. ఫ్రెండ్షిప్ బ్యాక్గ్రౌండ్లో ఈ సినిమా రానున్నట్లు తెలుస్తుంది. మనం చాలా మందిని కలుస్తాము, కొంతమందిని ,మర్చిపోతాం, కొంతమందిని గుర్తుంచుకుంటాం, కొంతమంది కోసం మాత్రమే పోరాడతాం. కొంతమంది స్నేహితులు మాత్రం నీ కోసం ÷ట్ చేయడానికి రెడీగా ఉంటారు అంటూ ఈ పోస్టర్ కింద మేకర్స్ రాసుకోచ్చారు. ఇక ఈ సినిమాను మళ్ళీరావా, ఏజెంట్ సాయి శ్రీనివాస్ ఆత్రేయ, మసూద.. లాంటి బ్లాక్ బస్టర్ చిత్రాల నిర్మాత రాహుల్ యాదవ్ నక్కా నిర్మిస్తున్నాడు.


## నితిని పుట్టనరోజు సందర్భం వేణుశ్రీరామ్ దర్శకత్వంలో కొత్త సినిమా

హీరో నితిన్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులతో పాటు సినీ ప్రముఖులు నితిన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. అయితే నితిన్ బర్త్ డే సందర్భంగా తాను నటిస్తున్న కొత్త ప్రాజెక్ట్ నుంచి టైటిల్తో పాటు ఫస్ట్ లుక్ పోస్టర్ను మేకర్స్ విడుదల చేశారు. ఈ సినిమా తమ్ముడు అనే టైటిల్తో వస్తుండగా.. ఈ చిత్రానికి 'వకీల్ సాబ్' ఫేమ్ వేణు శ్రీరామ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇక తాజాగా ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్, టైటిల్ లోగో విడుదలైంది. ఇక ఈ పోస్టర్లో నితిన్ మాస్ లుక్లో అదరగొడుతున్నాడు. ఇక ఈ పోస్టర్ గమనిస్తే.. నితిన్ బస్పై కూర్చొని సుబ్రమణ్య స్వామి ఆయుధం పట్టుకుని కనిపిస్తున్నాడు. ఇక నితిన్ గత చిత్రాలకు భిన్నంగా.. చాలా క్రియేటివ్గా ఇ పోస్టర్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. కాంతార, విరూపాక్ష చిత్రాల సంగీత దర్శకుడు అజనీష్ లోక్నాథ్ ఈ చిత్రానికి మ్యూజిక్ అందిస్తుండగా.. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్లో దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్నాడు.

## వేసవి ఆటవిడుపు విదేశాలకు వెళ్లిన రామ్చరణ్

తెలుగు చిత్ర పరిశ్రమకి కూడా వేసవి తాపం బాగా ఎక్కువైంది. అందుకే కథానాయకులు అందరూ ఈ వేసవి తాపం తట్టుకోవటానికి విదేశాలు విశ్రాంతి కోసం వెళుతున్నారు. ఇప్పుడు రామ్ చరణ్ కూడా అదే దారిలో విదేశాలకి తన స్పెషల్ విమానంలో బయలుదేరారు. ఇదే విషయాన్ని అతను తన చిత్రం ద్వారా చెప్పారు. తనకున్న ప్రత్యేక విమానంలో తన సీటుపై తన పెట్ డాగ్ కూర్చుని ఉంటే, రామ్ చరణ్ అదే సీటు అంచున కూర్చొని బయటకి చూస్తున్నారు ఆ చిత్రంలో. 27న పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న రామ్ చరణ్ ఆరోజు ఎంతో బిజీగా గడిపారు. అదేరోజు తెల్లవారుజామున తిరుపతి వెళ్లి వేంకటేశ్వరస్వామి సన్నిధిలో కుటుంబంతో సహా దర్శనం చేసుకొని అదే రోజు ఉదయం హైదరాబాదు చేరుకున్నారు. ఇక అక్కడ నుండి అభిమానులు రామ్ చరణ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పడానికి విచ్చేస్తూనే వున్నారు.అంతకు ముందు రామ్ చరణ్, శంకర్ దర్శకత్వంలో వస్తున్న 'గేమ్ చేంజర్' సినిమా విశాఖపట్నంలో చిత్రీకరణలో పాల్గొన్నారు. ఇలా వరసగా తీరిక లేకుండా పని చేస్తూ ఇప్పుడు చిత్రీకరణకు కొంత విరామం ప్రకటించి విశ్రాంతి కోసమని విదేశాలకి పయనం అయ్యారు. రామ్ చరణ్ థాయిలాండ్ వెళుతున్నట్టుగా తెలిసింది. శంకర్ తో చేస్తున్న 'గేమ్ చేంజర్' సినిమా ఇప్పటికే బాగా ఆలస్యం అయిందని అంటున్నారు. దిల్ రాజు ఈ సినిమాకి నిర్మాత. అయితే రామ్ చరణ్ కొన్ని రోజులు విశ్రాంతి తీసుకొని తిరిగి వచ్చి ఆ సినిమా చిత్రీకరణ పూర్తయ్యేవరకు పాల్గొంటారని తెలిసింది. తరువాత రామ్ చరణ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో చెయ్యవలసిన సినిమా చిత్రీకరణలో పాల్గొంటారు.








## నితిన్, వెంకీ కుడుముల కాంబో బర్త్డే సందర్భంగా పోస్టర్ విడుదల

టాలీవుడ్ హీరో నితిన్, వెంకీ కుడుముల కాంబోలో వస్తున్న తాజా చిత్రం రాబిన్హుడ్. భీష్మ సినిమా తర్వాత వీరిద్దరి కాంబినేషన్లో ఈ సినిమా వస్తుండటంతో ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. అయితే నితిన్ పుట్టినరోజు కావడంతో మూవీ నుంచి స్పెషల్ బర్త్డే విషెస్ తెలిపారు మేకర్స్. ఈ సినిమా నుంచి నితిన్కు బర్త్డే విషెస్ తెలుపుతూ కొత్త పోస్టర్ను పంచుకున్నారు. ఇక ఈ పోస్టర్లో నితిన్ కమాండర్ గెటప్లో మాస్ లుక్లో అలరిస్తున్నాడు. అయితే నితిన్ ఈ సినిమాలో దొంగగా కనిపించబోతున్నాడు. నటకిరిటీ రాజేంద్రప్రసాద్, వెన్నెల కిశోర్ ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్పై నవీన్ యేర్నేని, రవి శంకర్ నిర్మిస్తున్నారు. జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.




## కలియుగం పట్టణంలో నిన్న విడుదల ఒక్కరోజులోనే నిలుపుదల

నాని మూవీ వర్క్స్, రామా క్రియేషన్స్ ఆధ్వర్యంలో విశ్వ కార్తికేయ,ఆయుషి పటేల్ హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం 'కలియుగం పట్టణంలో' . కొత్త కాన్సెప్ట్తో తెరకెక్కిన ఈ చిత్రానికి కథ, స్క్రీన్ప్లే, డైలాగ్స్, దర్శకత్వం రమాకాంత్ రెడ్డి . డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి, జి మహేశ్వరరెడ్డి, కాటం రమేష్లు నిర్మించిన ఈ చిత్రం మార్చి 29న విడుదల అంటూ అధికారికంగా ప్రకటించి.. చెప్పిన తేదీకే సినిమాను విడుదల చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో శుక్రవారం విడుదలై మంచి ప్రశంసలను అందుకున్న ఈ చిత్రాన్ని మేకర్స్ ఆపేశారు. మళ్లీ త్వరలోనే గ్రాండ్గా రిలీజ్ చేస్తామని ప్రకటించారు.
కారణం ఏంటనేది తెలియలేదు కానీ.. మేకర్సే అధికారికంగా ఈ విషయాన్ని తెలియజేశారు. దీంతో.. ఇలా ఒక్కరోజు థియేటర్లలో ప్రదర్శించబడి.. ఆపేసిన చిత్రంగా ఈ 'కలియుగం పట్టణంలో' రికార్డ్ క్రియేట్ చేసింది. కొన్ని అనివార్య కారణాల వల్ల ఈ చిత్రాన్ని నిలిపి వేస్తున్నామని.. మళ్లీ ఈ సినిమా రిలీజ్ డేట్ను త్వరలోనే ప్రకటిస్తామని నిర్మాతలు అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఇక శుక్రవారం థియేటర్లలోకి వచ్చిన ఈ చిత్రం.. ఆకట్టుకునే స్క్రీన్ప్లే, క్లైమాక్స్లో వచ్చే ట్విస్టులతో ప్రేక్షకులను రంజింపజేసినట్లుగా తెలుస్తోంది. విమర్శకుల నుండి ప్రశంసలు కూడా ఈ మూవీకి వచ్చాయి. విశ్వ కార్తికేయ నటన, ఆయుషి అందం.. నూతన దర్శకుడైనా కూడా రమాకాంత్ రెడ్డి రాసుకున్న కథ, సినిమాను తీసిన విధానంపై ప్రేక్షకులలో పాజిటివ్ స్పందన వినబడింది. మరి మళ్లీ ఈ సినిమా ఎప్పుడు థియేటర్లలోకి వస్తుందనేది తెలియాలంటే.. మేకర్స్ నుండి ప్రకటన వచ్చే వరకు ఆగాల్సిందే.

# హనుమాన్ చిత్రం ఓ అద్భుతం



### ప్రశంసలు కురిపించిన పరుచూరి పాలాభైరవి ప్రభావం కనిపించిందని వెల్లడి

ఈ ఏడాది సంక్రాంతి బరిలో విజేతగా నిలిచి అద్భుతమైన వసూళ్లు సాధించిన 'హనుమాన్' చిత్రంపై రచయిత పరుచూరి గోపాలకృష్ణ ప్రశంసలు కురింపించారు. చిత్రంలో పాలాళభైరవి ప్రభావం ఉందని అన్నారు. ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో తేజ సజ్జా హీరోగా తెరకెక్కిన ఈ సినిమాలో ఓపెనింగ్ సన్నివేశంలోని ట్విస్ట్ను చివర్లో చూపించారని.. దాన్ని ఎవరూ ఊహించలేదన్నారు. 'హనుమాన్'ను చక్కగా తెరకెక్కించారు. ఆయన గొప్ప దైవభక్తుడు. అలాంటి ఆయన సాయంతోనే రాముడు.. సీతమ్మను లంక నుంచి విడిపించుకున్నాడు. ఈ సినిమా చూసేటప్పుడు పురాణాలన్నీ మన మనసులో మెదులుతూ ఉంటాయి. ఎన్టీఆర్ హీరోగా వచ్చిన 'పాతాళభైరవి' స్ఫూర్తి ఇందులో కొన్ని పాత్రల్లో కనిపించింది. ఆ సినిమా స్ఫూర్తితో రూపొందించిన హనుమంతుడి కథే 'హనుమాన్'. చిన్న పిల్లాడు పెద్ద విలన్లను పడగొట్టినట్లు చూపించడం బాగుండదు కాబట్టి ఆ అబ్బాయికి దైవశక్తి తోడున్నట్లు చూపించారు.
'పాతాళభైరవి' సినిమాను ఎన్టీఆర్తో తీయడానికి అందరూ భయపడ్డారు. కానీ, ఇప్పుడు 'హనుమాన్'ను తేజ సజ్జాతో తీసేందుకు ప్రశాంత్వర్మ భయపడలేదు. అతడి ధైర్యానికి హ్యాట్సాఫ్. తన స్క్రీన్ప్లేపై అంత నమ్మకం పెట్టుకున్నారు. ఓపెనింగ్లో హీరోను చిలిపి పనులు చేసే కుర్రాడిలా చూపించడం దర్శకుడి తెలివితేటలకు నిదర్శనం. ఒక సన్నివేశంలో హీరో తన చేతులతో కొండను ఎత్తుతాడు.. అప్పుడు గోవర్ధన గిరి ఎత్తిన శ్రీకృష్ణుడిలా కనిపిస్తాడు. కొండంత బలమున్న ఈ సినిమా కథను కూడా తేజసజ్జా తన భుజాలపై వేసుకున్నాడు. అతడిని ప్రశాంత్ వర్మ విజయంవైపు నడిపించారు. ఈ సినిమా క్రెడిట్స్ ఎక్కువ శాతం దర్శకుడికే వెళ్తాయి. పురాణాల్లోని పాత్రలన్నీ మన మనసుల్లో నిండిపోయాయి. వాటిని మనమంతా విశ్వసిస్తాం. ఆ విశ్వాసమే ప్రశాంత్ వర్మ 'హనుమాన్' తీయడానికి కారణమైంది. ఆయన్ని నమ్మిన నిర్మాతలను కూడా మెచ్చుకోవాలి. సినిమా విజయం అందులోని సన్నివేశాలపై ఆధారపడి ఉంటుంది. ఏ సీన్ తర్వాత ఏది రావాలనేది తెలిసి ఉండాలి. లేదంటే కష్టం. ఇందులోని



ఎన్నో సన్నివేశాలను దర్శకుడు తెలివిగా ముగించారు. అక్కాతమ్ముళ్ల అనుబంధం కూడా అద్భుతం. అక్క పాత్రకు ఇచ్చిన ముగింపు నేను ఊహించలేదు. దేవుడి కోసం ఈ కథను చూపిస్తున్నాడు అనుకునే సమయానికి పగ, ప్రతీకారాలను చూపించారు. అలా చూపించడం డైరెక్టర్ తెలివితేటలే. చిన్న హీరోతో పెద్ద కథను నడిపిస్తున్నా అని ఆయన అనుక్షణం గుర్తుపెట్టు కున్నారు. చివరి అరగంట ఉత్కంఠ భరితంగా ఉంది. ఈ సినిమా ఇప్పటికే వందల కోట్లు వసూళ్లు చేసింది. దీని గురించి పెద్దగా చెప్పాల్సిన అవసరం లేదు. ఒక్క మాటలో చెప్పాలంటే అద్భుతమైన సినిమా తీసి నేటి తరాన్ని ఆకర్షించారు' అని దర్శకనిర్మాతలకు శుభాకాంక్షలు తెలిపారు.

స్పోర్ట్స్



# పంజాబ్‌పై లక్నో విజయం





ఐపీఎల్-2024లో లక్నో సూపర్ జెయింట్స్ బోణీ కొట్టింది. లక్నో వేదికగా పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 21 పరుగుల తేడాతో లక్నో విజయం సాధించింది.

200 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పంజాబ్.. నిర్ణీత ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 178 పరుగులకే పరిమితమైంది. పంజాబ్ బ్యాటర్లలో కెప్టెన్ శిఖర్ ధావన్(70) పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. లక్నో బౌలర్లలో యువ పేసర్ మయాంక్ యాదవ్ 3 వికెట్లతో అదరగొట్టగా.. మోహ్సిన్ ఖాన్ రెండు వికెట్లు సాధించారు.



అంతకుముందు బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 199 పరుగులు చేసింది. లక్నో బ్యాటర్లలో డికాక్(54) పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా.. పూరన్(42), కృనాల్ పాండ్యా(43) కీలక ఇన్నింగ్స్‌లు ఆడారు. లక్నో బౌలర్లలో సామ్ కుర్రాన్ 3 వికెట్లు పడగొట్టగా.. అర్ష్‌దీప్ సింగ్ రెండు, రబాడ, రాహుల్ చాహర్ తలా వికెట్ సాధించారు.

ఐదో వికెట్ డౌన్.. కుర్రాన్ ఔట్
17 ఓవర్ వేసిన మొహ్సిన్ ఖాన్ బౌలింగ్‌లో పంజాబ్ కింగ్స్ వరుసగా రెండు వికెట్లు కోల్పోయింది. తొలుత ?ధావన్(70) ఔట్ కాగా.. సామ్ కుర్రాన్ డకౌట్‌గా వెనుదిరిగాడు. 17 ఓవర్లకు పంజాబ్ స్కోర్ 144/5.

మూడో వికెట్ డౌన్..
139 పరుగుల వద్ద పంజాబ్ కింగ్స్ మూడో వికెట్ కోల్పోయింది. 6 పరుగులు చేసిన జితేష్ శర్మ.. మయాంక్ యాదవ్ బౌలింగ్‌లో ఔటయ్యాడు.

రెండో వికెట్ డౌన్.. సిమ్రాన్ సింగ్ ఔట్
128 పరుగుల వద్ద పంజాబ్ రెండో వికెట్ కోల్పోయింది. 19 పరుగులు చేసిన ప్రభు సిమ్రాన్ సింగ్.. మయాంక్ యాదవ్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. 14 ఓవర్లకు పంజాబ్ స్కోర్ :129/4. క్రీజులో శిఖర్ ధావన్(67), జితేష్ శర్మ(1) ఉన్నారు.

తొలి వికెట్ కోల్పోయిన పంజాబ్.. బెయిర్ స్టో ఔట్
102 పరుగుల వద్ద పంజాబ్ తొలి వికెట్ కోల్పోయింది. 42 పరుగులు చేసిన జానీ బెయిర్ స్టో.. మయాంక్ యాదవ్ బౌలింగ్‌లో ఔటయ్యాడు.

10 ఓవర్లకు పంజాబ్ స్కోర్: 98/0
10 ఓవర్లు ముగిసే సరికి పంజాబ్ వికెట్ నష్టపోకుండా 98 పరుగులు చేసింది. క్రీజులో శిఖర్ ధావన్(56), జానీ బెయిర్ స్టో(42) పరుగులతో ఉన్నారు.
దంచికొడుతున్న పంజాబ్ ఓపెనర్లు..
6 ఓవర్లు ముగిసే సరికి పంజాబ్ కింగ్స్ వికెట్ నష్టపోకుండా 60 పరుగులు చేసింది. క్రీజులో శిఖర్ ధావన్(41), జానీ బెయిర్ స్టో(19) పరుగులతో ఉన్నారు.

2 ఓవర్లకు పంజాబ్ స్కోర్: 16/0
2 ఓవర్లు ముగిసే సరికి పంజాబ్ కింగ్స్ వికెట్ నష్టపోకుండా 16 పరుగులు చేసింది. క్రీజులో శిఖర్ ధావన్(7), జానీ బెయిర్ స్టో(9) పరుగులతో ఉన్నారు.

రాణించిన లక్నో బ్యాటర్లు.. పంజాబ్ టార్గెట్ 200 పరుగులు
టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 199 పరుగులు చేసింది. లక్నో బ్యాటర్లలో డికాక్(54) పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా.. పూరన్(42), కృనాల్ పాండ్యా(43) కీలక ఇన్నింగ్స్‌లు ఆడారు. లక్నో బౌలర్లలో సామ్ కుర్రాన్ 3 వికెట్లు పడగొట్టగా.. అర్ష్‌దీప్ సింగ్ రెండు, రబాడ, రాహుల్ చాహర్ తలా వికెట్ సాధించారు.

ఐదో వికెట్ డౌన్.. పూరన్ ఔట్
పూరన్ రూపంలో లక్నో ఐదో వికెట్ కోల్పోయింది. 42 పరుగులు చేసిన పూరన్.. రబాడ బౌలింగ్‌లో ఔటయ్యాడు. 17 ఓవర్లకు లక్నో స్కోర్: 160/5. క్రీజులో బదోని(6), కృనాల్ పాండ్యా(13)
పరుగులతో ఉన్నారు.

నాలుగో వికెట్ కోల్పోయిన లక్నో.. డికాక్ ఔట్
క్వింటన్ డికాక్ రూపంలో లక్నో నాలుగో వికెట్ కోల్పోయింది. 54 పరుగులు చేసిన డికాక్.. అర్షదీప్ సింగ్ బ బౌలింగ్‌లో ఔటయ్యాడు. 14 ఓవర్లకు లక్నో స్కోర్: 136/4. క్రీజులో పూరన్(33), బదోని(2) పరుగులతో ఉన్నారు.

13 ఓవర్లకు లక్నో స్కోర్: 113/3
13 ఓవర్లు ముగిసే సరికి లక్నో 3 వికెట్ల నష్టానికి లక్నో 113 పరుగులు చేసింది. క్రీజులో డికాక్(47), పూరన్(24) పరుగులతో ఉన్నారు.

మూడో వికెట్ కోల్పోయిన లక్నో.. పడిక్కల్ ఔట్
మార్కస్ స్టోయినిష్ రూపంలో లక్నో మూడో వికెట్ కోల్పోయింది. 19 పరుగులు చేసిన స్టోయినిష్.. రాహుల్ చాహర్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. 9 ఓవర్లకు లక్నో స్కోర్: 80/3. క్రీజులో డికాక్(35), పూరన్(1) పరుగులతో ఉన్నారు.

రెండో వికెట్ కోల్పోయిన లక్నో.. పడిక్కల్ ఔట్
దేవ్‌దత్త్ పడిక్కల్ రూపంలో లక్నో రెండో వికెట్ కోల్పోయింది. 9 పరుగులు చేసిన పడిక్కల్.. సామ్ కుర్రాన్ బౌలింగ్‌లో ధావన్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. 6 ఓవర్లకు లక్నో స్కోర్: 54/2. క్రీజులో డికాక్(28), స్టోయినిష్(1) పరుగులతో ఉన్నారు.

తొలి వికెట్ కోల్పోయిన లక్నో.. రాహుల్ ఔట్
35 పరుగుల వద్ద లక్నో సూపర్ జెయింట్స్ తొలి వికెట్ కోల్పోయింది. 15 పరుగులు చేసిన కేఎల్ రాహుల్.. అర్ష్‌దీప్ సింగ్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. క్రీజులోకి దేవ్‌దత్త్ పడిక్కల్ వచ్చాడు. 4 ఓవర్లకు లక్నో స్కోర్: 35/1

2 ఓవర్లకు లక్నో స్కోర్: 12/0
టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న లక్నో సూపర్ జెయింట్స్ 2 ఓవర్లు ముగిసే సరికి వికెట్ నష్టపోకుండా 12 పరుగులు చేసింది. క్రీజులో కేఎల్ రాహుల్(2), డికాక్(9) పరుగులతో ఉన్నారు.

ఐపీఎల్-2024లో భాగంగా లక్నో వేదికగా పంజాబ్ కింగ్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్లు తలపడుతున్నాయి. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన లక్నో సూపర్ జెయింట్స్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. ఈ మ్యాచ్‌లో లక్నో కెప్టెన్‌గా నికోలస్ పూరన్ వ్యవహరిస్తున్నాడు. రెగ్యులర్ కెప్టెన్ కేఎల్ రాహుల్ ఇంపాక్ట్ ప్లేయర్‌గా బరిలోకి దిగనున్నాడు.


తుది జట్లు
లక్నో సూపర్ జెయింట్స్: క్వింటన్ డి కాక్(వికెట్ కీపర్), కేఎల్ రాహుల్, దేవదత్ పడిక్కల్, ఆయుష్ బదోని, నికోలస్ పూరన్(కెప్టెన్), మార్కస్ స్టోయినిస్, కృనాల్ పాండ్యా, రవి బిష్ణోయ్, మొహ్సిన్ ఖాన్, మయాంక్ యాదవ్, మణిమారన్ సిద్ధార్థ్

## సెమీస్‌లో ఓడిన సిక్కిరెడ్డి-సుమీత్ జోడీ



మాడ్రిడ్: స్పెయిన్ మాస్టర్స్ బ్యాడ్మింటన్ వరల్డ్ టూర్ సూపర్-300 టోర్నీలో భారత క్రీడాకారుల పోరాటం ముగిసింది. బరిలో మిగిలిన మిక్స్‌డ్ డబుల్స్ జోడీ సిక్కి రెడ్డి-సుమీత్ రెడ్డి సెమీఫైనల్లో వెనుదిరిగింది. శనివారం జరిగిన మ్యాచ్‌లో ప్రపంచ 66వ ర్యాంక్‌లో ఉన్న సిక్కి-సుమీత్ 17-21, 12-21తో ప్రపంచ 17వ ర్యాంక్‌లో ఉన్న రినోవ్ రివాల్డీ-పితా మెంతారి (ఇండోనేసియా) జంట చేతిలో ఓడిపోయింది. సిక్కి-సుమీత్ జోడీకి 2,940 డాలర్ల (రూ. 2 లక్షల 45 వేలు) ప్రైజ్‌మనీతోపాటు 4,900 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

## నిశాన్, కరుణరత్నే, కుశాల్ అర్ధ సెంచరీలు



చట్టోగ్రామ్: బంగ్లాదేశ్‌తో మొదలైన రెండో టెస్టులో శ్రీలంక భారీ స్కోరు దిశగా సాగుతోంది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న శ్రీలంక తొలి రోజు ఆట ముగిసే సమయానికి 90 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 314 పరుగులు సాధించింది.టాపార్డర్ బ్యాటర్లు నిశాన్ మదుష్క (57బీ 6 ఫోర్లు), దిముత్ కరుణరత్నే (86బీ 8 ఫోర్లు, 1 సిక్స్), కుశాల్ మెండిస్ (93బీ 11 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ సెంచరీలతో రాణించారు. నిశాన్, కరుణరత్నే తొలి వికెట్‌కు 96 పరుగులు జోడించారు.నిశాన్ అవుటయ్యాక కుశాల్ మెండిస్‌తో కలిసి కరుణరత్నే రెండో వికెట్‌కు 114 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. ప్రస్తుతం దినేశ్ చండీమల్ (34 బ్యాటింగ్‌బీ 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), కెప్టెన్ ధనంజయ డిసిల్వా (15 బ్యాటింగ్‌బీ 2 ఫోర్లు) క్రీజులో ఉన్నారు. నాలుగు నెలల తర్వాత మళ్లీ అంతర్జాతీయ మ్యాచ్ ఆడుతున్న బంగ్లాదేశ్ స్టార్ షకీబ్ అల్ హసన్ 18 ఓవర్లు వేసి 60 పరుగులిచ్చి ఒక వికెట్ పడగొట్టాడు.

## కేఎల్ రాహుల్ టీమ్‌లోకి కివీస్ ఖతర్నాక్ బౌలర్.. ఎన్ని కోట్లకు దక్కించుకుందంటే?



ఐపీఎల్ 14వ సీజన్‌ను లక్నో సూపర్ జెయింట్ ఓటమితో ప్రారంభించింది. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో లక్నో 20 పరుగుల తేడాతో ఓడిపోయింది. శనివారం (మార్చి 30న) సొంత గడ్డపై పంజాబ్ కింగ్స్‌తో రెండో మ్యాచ్ ఆడనుంది. ఇదిలా ఉంటే ఐపీఎల్ కు ముందే లక్నోకు పెద్ద ఎదురు దెబ్బ తగిలింది.ఐపీఎల్ 14వ సీజన్‌ను లక్నో సూపర్ జెయింట్ ఓటమితో ప్రారంభించింది. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో లక్నో 20 పరుగుల తేడాతో ఓడిపోయింది. శనివారం (మార్చి 30న) సొంత గడ్డపై పంజాబ్ కింగ్స్‌తో రెండో మ్యాచ్ ఆడనుంది. ఇదిలా ఉంటే ఐపీఎల్ కు ముందే లక్నోకు పెద్ద ఎదురు దెబ్బ తగిలింది.ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ డేవిడ్ వీలీ లక్నో జట్టును వీడాడు. అతనిని రూ. 2కోట్లకు కొనుగోలు చేసింది లక్నో ఫ్రాంచైజీ. అయితే ఇప్పుడు వ్యక్తిగత కారణాలతో డేవిడ్ స్వదేశానికి వెళ్లిపోయాడు. దీంతో వీలీ స్థానంలో న్యూజిలాండ్ ఫాస్ట్ బౌలర్ మాట్ హెన్రీని చేర్చారు. ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా సమాచారం అందించింది ఐపీఎల్.లక్నో మాట్ హెన్రీని రూ. 1.25 కోట్లప్రాథమిక ధరకు తీసుకుంది. ఇదిలా ఉంటే, ఐపీఎల్‌లో పాల్గొనడం మాట్ హెన్రీకి ఇదే తొలిసారి కాదు. మాట్ గతంలో చెన్నై సూపర్ కింగ్స్, పంజాబ్ కింగ్స్ జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. ఇప్పుడు లక్నో అతని మూడవ జట్టుగా మారింది. ఇక మ్యాచ్‌ల విషయానికి వస్తే..ఇవాళ పంజాబ్ కింగ్స్ తో తలపడనుంది లక్నో టీమ్. అటల్ బిహారి వాజ్ పేయి స్టేడియంలో జరిగే ఈ మ్యాచ్ లో గెలిచి బోణీ కొట్టాలని చూస్తోంది లక్నో టీమ్.లక్నో సూపర్ జెయింట్స్ జట్టు లక్నో సూపర్ జెయింట్స్: కేఎల్ రాహుల్ (కెప్టెన్), అమిత్ మిశ్రా, ఆయుష్ బడోని, దీపక్ హుడా, దేవదత్ పడిక్కల్, కృష్ణప్ప గౌతమ్, కృనాల్ పాండ్యా, కైల్ మేయర్స్, మార్కస్ స్టోయినిస్, మయాంక్ యాదవ్, మొహసిన్ ఖాన్, నవీన్ ఉల్ హక్, నికోలస్ పూర్ణన్, నికోలస్ పూరన్ క్వింటన్ డి కాక్, రవి బిష్ణోయ్, యశ్ ఠాకూర్, యుధ్వీర్ సింగ్, శివమ్ మావి, ఎం సిద్ధార్థ్, డేవిడ్ విల్లీ, అష్టన్ టర్నర్, అర్షిన్ కులకర్ణి, అర్షద్ ఖాన్, షమర్ జోసెఫ్

## బోపన్న-ఎబ్డెన్ జోడీకి మయామి మాస్టర్స్ టైటిల్



ఫ్లోరిడా: ప్రతిష్టాత్మక మయామి ఓపెన్ మాస్టర్స్ సిరీస్-1000 టెన్నిస్ టోర్నీ పురుషుల డబుల్స్ విభాగంలో టాప్ సీడ్ రోహన్ బోపన్న (భారత్)-మాథ్యూ ఎబ్డెన్ (ఆస్ట్రేలియా) జోడీ టైటిల్ సాధించింది.
శనివారం జరిగిన ఫైనల్లో బోపన్న-ఎబ్డెన్ ద్వయం 6-7 (3/7), 6-3, 10-6తో 'సూపర్ టైబ్రేక్'లో రెండో సీడ్ ఆస్టిన్ క్రాయిసెక్ (అమెరికా)-ఇవాన్ డోడిగ్ (క్రొయేషియా) జంటపై నెగ్గింది. బోపన్న-ఎబ్డెన్‌లకు 4,47,300 డాలర్ల (రూ. 3 కోట్ల 72 లక్షలు) ప్రైజ్‌మనీ, 1000 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.ఒక గంట 42 నిమిషాలపాటు జరిగిన ఫైనల్లో బోపన్న ద్వయం ఆరు ఏస్‌లు సంధించి, ఆరు డబుల్ ఫాల్ట్‌లు చేసింది. తమ సర్వీస్‌ను ఒకసారి కోల్పోయి, ప్రత్యర్థి సర్వీస్‌ను రెండుసార్లు బ్రేక్ చేసింది. బోపన్న కెరీర్‌లో ఇది 26 డబుల్స్ టైటిల్‌కాగా... 'మాస్టర్స్ సిరీస్'లో ఆరో టైటిల్ కావడం విశేషం.44 ఏళ్ల బోపన్న గతంలో 'మాస్టర్స్ సిరీస్'లో ఇండియన్ వెల్స్ (2023), మోంటెకార్లో ఓపెన్ (2017), మాడ్రిడ్ ఓపెన్ (2015), పారిస్ ఓపెన్ (2012), పారిస్ ఓపెన్ (2011) టైటిల్స్ సాధించాడు. లియాండర్ పేస్ (2012లో) తర్వాత మయామి ఓపెన్ డబుల్స్ టైటిల్ నెగ్గిన రెండో భారతీయ క్రీడాకారుడిగా బోపన్న గుర్తింపు పొందాడు. ఈ విజయంతో బోపన్న సోమవారం విడుదల చేసే డబుల్స్ ర్యాంకింగ్స్‌లో మళ్లీ ప్రపంచ నంబర్‌వన్ ర్యాంక్‌ను సొంతం చేసుకుంటాడు.



## ఐపీఎల్‌లో ఫాస్టెస్ట్ డెలివరీ.. ఎవరీ మయాంక్ యాదవ్?

లక్నో సూపర్ జెయింట్స్ యువ పేసర్ మయాంక్ యాదవ్ తన ఐపీఎల్‌లో అరంగేట్రంలో ఆకట్టుకున్నాడు. ఐపీఎల్-2024లో భాగంగా పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్‌తో డెబ్యూ చేసిన మయాంక్ ..

తన పేస్ బౌలింగ్‌తో ప్రత్యర్థి బ్యాటర్లకు చుక్కలు చూపించాడు. 150 కి.మీ పైగా వేగంతో బౌలింగ్ చేసిన మయాంక్ పంజాబ్ బ్యాటర్లను ముప్పు తిప్పలు పెట్టాడు.

8 ఓవర్ల తర్వాత బౌలింగ్ ఎటాక్‌లోకి వచ్చిన మయాంక్.. బెయిర్ స్టోను ఔట్ చేసి పంజాబ్‌ను తిరిగి గేమ్‌లోకి తీసుకువచ్చాడు. ఆ తర్వాత ప్రభుసిమ్రాన్ సింగ్, జితేష్ శర్మలను ఔట్ చేసి మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశాడు. ఓవరాల్‌గా మయాంక్ తన నాలుగు ఓవర్లలో కోటాలో 27 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టాడు.

అంతేకాకుండా ఐపీఎల్-2024లో ఫాసెస్ట్ డెలివరీ వేసిన బౌలర్‌గా రికార్డులకెక్కాడు. 11 ఓవర్‌లో తొలి బంతిని 155.8 కి.మీ వేగంతో మయాంక్ బౌలింగ్ చేశాడు. ఇంతకుముందు ఈ రికార్డు రాజస్తాన్ పేసర్ నంద్రీ బర్గర్(153 కి.మీ వేగం) పేరిట ఉండేది.
ఓవరాల్‌గా ఐపీఎల్‌లో ఫాసెస్ట్ డెలివరీ వేసిన 5వ బౌలర్‌గా యాదవ్ నిలిచాడు. ఈ మ్యాచ్‌లో లక్నో 21 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఇక తొలి మ్యాచ్‌లోనే అదరగొట్టిన యువ పేసర్ గురించి పలు ఆసక్తికర విషయాలు తెలుసుకుందాం.

**ఎవరీ మయాంక్ యాదవ్..?**
21 ఏళ్ల మయాంక్ యాదవ్ ఢిల్లీలో జన్మించాడు. దేశీవాళీ క్రికెట్‌లో ఢిల్లీ జట్టుకు మయాంక్ ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఢిల్లీ తరపున మూడు ఫార్మాట్లలో మయాంక్ అరంగేట్రం చేశాడు. తొలుత రంజీ ట్రోఫీ 2022 సీజన్‌లో భాగంగా మహారాష్ట్రతో జరిగిన మ్యాచ్‌తో యాదవ్ ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో అడుగుపెట్టిన మయాంక్.. ఆ తర్వాత లిస్ట్-ఏ, టీ20 క్రికెట్‌లో అరంగేట్రం చేశాడు.
గతేడాది జరిగిన దేవధర్ ట్రోఫీలో నార్త్‌జోన్‌కు ప్రాతినిధ్యం వహించిన మయాంక్ అద్భుతమైన బౌలింగ్ ప్రదర్శన కనబరిచాడు. కేవలం 5 మ్యాచ్‌ల్లోనే 12 వికెట్లు పడగొట్టి జాయింట్ వికెట్ టేకర్‌గా నిలిచాడు. ఇప్పటివరకు మూడు ఫార్మాట్లలో 27 మ్యాచ్‌లు ఆడిన 46 వికెట్లు పడగొట్టాడు.
కాగా 2022లో జరిగిన ఐపీఎల్ మెగా వేలంలో రూ. 20 లక్షల కనీస ధరకు మయాంక్‌ను లక్నో కొనుగోలు చేసింది. కానీ గాయం కారణంగా ఐపీఎల్-2023 సీజన్‌కు దూరమయ్యాడు. అతని స్థానంలో అర్పిత్ గులేరియాను తీసుకున్నారు.అయితే ఐపీఎల్-2024 మినీ వేలంలో అతడిని లక్నో సొంతం సొంతం చేసుకుంది. ఈ క్రమంలో తన అరంగేట్ర మ్యాచ్‌లోనే సత్తాచాటాడు.

## లక్నో సూపర్ జెయింట్స్ జట్టులో మాథ్యూ హెన్రీ



న్యూజిలాండ్ పేస్ బౌలర్ మాథ్యూ హెన్రీకి ఐపీఎల్‌లో ఆడే అవకాశం లభించింది. గత ఏడాది జరిగిన వేలంలో హెన్రీని ఏ జట్టూ తీసుకోలేదు. అయితే లక్నో సూపర్ జెయింట్స్ జట్టు సభ్యుడు, ఇంగ్లండ్ పేస్ బౌలర్ డేవిడ్ విల్లే వ్యక్తిగత కారణాలతో ఐపీఎల్ నుంచి వైదొలిగాడు.దాంతో లక్నో ఫ్రాంచైజీ విల్లే స్థానంలో హెన్రీని అతని కనీస ధర రూ. 1 కోటీ 25 లక్షలకు తీసుకుంది. గతంలో చెన్నై సూపర్ కింగ్స్, పంజాబ్ కింగ్స్ జట్టులో సభ్యుడిగా ఉన్న 32 ఏళ్ల హెన్రీ న్యూజిలాండ్ తరఫున 25 టెస్టులు, 82 వన్డేలు, 17 టి20లు ఆడి 256 వికెట్లు పడగొట్టాడు.

## రన్నరప్ అంకిత-రుతుజా జోడీ



అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య డబ్ల్యూ50 టోర్నీ మహిళల డబుల్స్ విభాగంలో అంకిత రైనా-రుతుజా భోస్లే (భారత్) జోడీ రన్నరప్‌గా నిలిచింది. జపాన్‌లో శనివారం జరిగిన ఫైనల్లో అంకిత-రుతుజా ద్వయం 3-6, 5-7తో ఇరీనా హయాషి-సాకి ఇమామురా (జపాన్) జంట చేతిలో ఓడిపోయింది.86 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో అంకిత, రుతుజా తమ సర్వీస్‌ను నాలుగుసార్లు కోల్పోయింది.

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com